PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 79 | 02 గురువారం, జూలై 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

హలో రైతన్న - ఛలో ఏలూరు
ఆటోల ప్రచారం యాత్ర ప్రారంభం

తమిళనాడులో టివికె ప్రభుత్వ కూల్చివేతకు కుట్ర
ముగ్గురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

చెన్నై,జూలై1 ప్రజా సీమ :

తమిళనాడులో అధికారంలో ఉన్న టీవీకే ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్రలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. 15 మంది టీవీకే ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టి, ప్రభుత్వాన్ని కూల్చేందుకు ప్రయత్నిస్తున్నారన్న ఆరోపణలతో ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. టీవీకే ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలో మాజీ మంత్రి సెంథిల్ బాలాజీ పాత్రపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తమిళనాడు ఇంటెలిజెన్స్ అధికారులు ఈ కుట్రపై దర్యాప్తు చేపట్టారు.

మిగతా 2లో...

వీబీ-జీ-రామ్-జీ
పథకానికి నేడు శ్రీకారం

తిరుపతి జిల్లాలో ప్రారంభించనున్న మంత్రులు
ముఖ్య అతిథులుగా సిఎంబ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ రాక

తిరుపతి,జూలై1 ప్రజా సీమ :

రాష్ట్రంలో మాత్రం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జూలై 2వ తేదీన పథకాన్ని తిరుపతిలో ప్రారంభించనున్నారు.

మిగతా 2లో...

రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

ఆగివున్న ట్రక్కును
ఢీకొన్న బస్సు
మంటలు చెలరేగడంతో
ఏడుగురు సజీవ దహనం

దౌసా,జూలై1 ప్రజా సీమ :

రాజస్థాన్‌లో బుధవారం తెల్లవారు జామున ఘోర రోడ్డుప్రమాదం చోటు చేసుకుంది. దౌసా జిల్లాలో ప్రయాణికులతో వెళ్తున్న ఓ బస్సు, నిలిపి ఉంచిన ట్రక్కును బలంగా ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన వెంటనే వాహనాల్లో మంటలు చెలరేగడంతో ఘటనా స్థలంలోనే ఏడుగురు ప్రయాణికులు సజీవదహన మయ్యారు. స్థానిక సమాచారం ప్రకారం.. బస్సు వేగంగా వెళ్తూ రోడ్డు పక్కన ఉన్న ట్రక్కును వెనుక వైపు నుంచి వేగంగా ఢీకొట్టింది. ఢీకొట్టిన తీవ్రతకు క్షణాల వ్యవధిలోనే బస్సులో భారీగా మంటలు వ్యాపించాయి. ప్రయాణికులు నిద్రమత్తులో ఉండటంతో ఏం జరుగుతుందో తెలుసుకునే లోపే మంటలు బస్సు మొత్తాన్ని చుట్టుముట్టాయి.

మిగతా 2లో...

పొదుపులో మన డ్వాక్రా మహిళలు
దేశానికే ఆదర్శం

- రాష్ట్రంలో ప్రజాభీష్టం ప్రకారమే కూటమి ప్రజా ప్రభుత్వ పాలన
- నేరస్థులకు వంతపాడే రాజకీయ పార్టీలు మనకెందుకు
- సైకో సహకారంతోనే గొడ్డలి పార్టీ నేతల మాటలు, చేతలు
- మావిగన్ అన్న వ్యక్తులు రాజధానికి రౌడీల్లా దండయాత్రలు
- పున్నపువారిపల్లెలో పేదలసేవలో కార్యక్రమంలో చంద్రబాబు

నెల్లూరు,జూలై1 ప్రజా సీమ :

రాష్ట్రాభివృద్ధితో పాటు తెలుగువారిని అందలం ఎక్కించటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన అందిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజాభీష్టం మేరకే సుపరిపాలన అందిస్తున్నామని వివరించారు. ప్రజల జీవితాల్లో శాశ్వతంగా వెలుగులు నింపే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ....'ప్రజలు చూపిస్తున్న అభిమానంతో పడుతున్న కష్టాన్ని మర్చిపోతున్నాం. గత పాలకులు నెల్లూరు జిల్లాను అశాస్త్రీయంగా విభజించారు. గూడూరును తిరిగి నెల్లూరు జిల్లాలో కలుపుతామని హామీ ఇచ్చి నెరవేర్చాం.

మిగతా 2లో...

సాయకృష్ణ లాకప్ డెత్ కేసు
మరో ఇద్దరు కానిస్టేబుళ్లకు 14రోజుల రిమాండ్

విజయవాడ,జూలై1 ప్రజా సీమ :

సాయికృష్ణ లాకప్‌డెత్ కేసులో మరో ఇద్దరు పోలీసులను సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. కేసులో నిందితులుగా ఉన్న కానిస్టేబుళ్లు బాబురావు, సాంబయ్యలను అదుపులోకి తీసుకున్న అధికారులు.. వారికి వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం జిల్లా కోర్టులో హాజరుపర్చారు. ఈ సందర్భంగా కోర్టుకు సిట్ అధికారులు.. రిమాండ్ రిపోర్ట్‌ను సమర్పించారు. ఇద్దరు కానిస్టేబుళ్లకు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. వారిని అవనిగడ్డ జైలుకు తరలించాలంటూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. మిగతా 2లో...

న్యాయవాదులకు అండగా ప్రొటెక్షన్ యాక్ట్: లోకేశ్

అమరావతి,జూలై1 ప్రజా సీమ :

రాష్ట్రంలో న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేకంగా అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావడానికి ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన మరో 'యువగళం' హామీ అమలు దిశగా మంత్రి నారా లోకేశ్ చర్యలు చేపట్టారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టాన్ని అమలు చేయాలని న్యాయవాదుల ప్రతినిధులు మంత్రి లోకేశ్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చట్టం రూపకల్పన, అమలు విధానంపై మంత్రి ఫరూక్‌తో లోకేశ్ చర్చించినట్లు సమాచారం.

హీరో మోటార్స్ సంస్థ గ్లోబల్ పార్ట్స్ సెంటర్ 2.0 ప్లాంట్ కు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు

చిత్తూరు/సత్యవేడు ప్రజా సీమ :

రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు పీ4 కార్యక్రమంలో హీరో మోటార్స్ భాగస్వామ్యం.పీ4లో మార్గదర్శిగా మారి పేదలకు అండగా నిలువనున్న హీరో మోటార్స్ సంస్థ.స్వర్ణాంధ్ర ఫౌండేషన్ ద్వారా డాక్టర్ బ్రిజ్ మోహన్ లాల్ ముంజల్ హీరోస్ ఆఫ్ టుమారో పేరిట స్కాలర్ షిప్ లను అందించడానికి ముందుకు వచ్చిన హీరో సంస్థ. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా స్కాలర్ షిప్ లు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించిన హీరో సంస్థ.

మిగతా 2లో...



ఎపిలో విద్యా సంస్కరణలు భేష్
లోకేశ్‌ను అభినందించిన రాష్ట్రపతి

అనంతపురం,జూలై1 ప్రజా సీమ :

ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసించారు. విద్యాశాఖ మంత్రిగా దేశానికే ఆదర్శంగా ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కోసం కృషి చేస్తూ, ఎన్నో సంస్కరణలు విజయవంతంగా అమలు చేస్తున్న లోకేశ్‌ను రాష్ట్రపతి అభినందించారు. ఈ సంస్కరణలు కొనసాగాలని సూచించారు. బుధవారం అనంతపురంలోని ఏపీ సెంట్రల్ యూనివర్సిటీ తొలి స్నాతకోత్సవానికి హాజరై

మిగతా 2లో...

ఆప్యాయంగా పలకరింస్తూ
పెన్షన్లు అందచేత
పేదలకు పెన్షన్ల పంపిణీ చేసిన హోంమంత్రి అనిత

అనకాపల్లి,జూలై1 ప్రజా సీమ :

రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కొనసాగుతోంది. ఆయా నియోజకవర్గాల్లో లబ్దిదారులకు మంత్రులు, అధికారులు పెన్షన్లను పంపిణీ చేస్తున్నారు. ఇందులో భాగంగా అనకాపల్లి జిల్లా పాయకరావు పేట నియోజకవర్గంలో పాత పెద్దిరెడ్డి వారి వీధిలో హోం మంత్రి అనిత పెన్షన్లను పంపిణీ చేశారు. వర్షంలో కూడా ఇంటింటికీ వెళ్లి పెన్షన్లను లబ్దిదారులకు అందజేశారు. ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పాయకరావుపేట వార్డుల్లో పర్యటించిన అనిత.. పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ప్రకృతితో కూడిన అభివృద్ధే శాశ్వతం

- కాంక్రీట్ జంగిల్ మధ్య 'గ్రీన్ లంగ్స్'గా నగర వనాలు
- రూ. 36 కోట్ల వ్యయంతో 18 నగర వనాల అభివృద్ధి
- అటవీ సంపద, సాంప్రదాయాల కలబోతగా నిర్మాణం
- వినోదం, ఆరోగ్యం ఒకే చోట ఉండేలా ప్రత్యేక సౌకర్యాలు
- రాష్ట్ర వ్యాప్తంగా 18 నగర వనాలను వర్చువల్ గా ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి పవన్

అమరావతి, జూలై 1 ప్రజా సీమ :

'ఏ దేశమైతే ప్రకృతితో కలిసి ఎదుగుతుందో, ఆ దేశం ఎప్పటికీ నిలిచి ఉంటుంది. ప్రకృతితో పాటు సాధించే అభివృద్ధే శాశ్వతంగా ఉంటుంది' అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. మన వారసత్వం అనేది కేవలం మనం నిర్మించిన కట్టడాలు కాకూడదని, మనం కాపాడిన ప్రకృతి అయి ఉండాలని ఆకాంక్షించారు.

మిగతా 2లో...

ప్రజాసీమ

ఎపిలో విద్యా సంస్కరణలు భేష్

తిరిగి వెళుతున్నప్పుడు రాష్ట్రపతికి వీడ్కోలు పలికేందుకు హెలికాప్టర్ వరకు మంత్రి లోకేశ్ వెళ్లారు. తన దగ్గరకు మంత్రిని పిలిచిన రాష్ట్రపతి.. ఏపీలో విద్యాసంస్కరణలు, విద్యా వ్యవస్థలో తీసుకొచ్చిన మార్పులు చాలా బాగున్నాయని అభినందించారు. వీటిని కొనసాగించాలని సూచించారు. విద్యార్థులు కేంద్రంగా సాగుతున్న విద్యా వ్యవస్థలో మార్పులు వారి బంగారు భవిష్యత్తుకు మార్గం వేస్తాయని రాష్ట్రపతి అన్నారు. స్నాతకోత్సవంలో మంత్రి లోకేశ్ ప్రసంగం స్ఫూర్తివంతంగా సాగిందని అభినందించారు. సభకు హాజరైన గ్రాడ్యుయేట్స్‌కు మంచి సందేశం ఇచ్చారని లోకేశ్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసించారు.

మొదటిపేజీ తరువాయి

ఆప్యాయంగా పలకరింస్తూ పెన్షన్లు అందచేత

మామిడిపండ్లు అమ్మే పైడమ్మతో హోం మంత్రి ఆప్యాయంగా మాట్లాడారు. ఆపై ఆమె వద్ద పండ్లను కొనుగోలు చేశారు. పాయకరావుపేటలో రోడ్డుపక్కన టిఫిన్ షాపు నిర్వాహకురాలిని పలకరించారు. అక్కడే స్థానిక నాయకులతో కలిసి అనిత గారెలు తిన్నారు. అనంతరం పాయకరావుపేట ఖఊఅలో నూతన భవనాన్ని హోం మంత్రి అనిత ప్రారంభించారు.

మొదటిపేజీ తరువాయి

హలో రైతన్న – చలో ఏలూరు

ఏలూరు జులై 1 ప్రజా సీమ :

ఈనెల 3,4,5 తేదీల్లో ఏలూరులో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర 23వ మహాసభలు సందర్భంగా జులై 3న జరుగుతున్న హలో రైతన్న –చలో ఏలూరు కార్యక్రమం విజయవంతం కోసం ఆటోల ప్రచార యాత్రను బుధవారం ప్రారంభించారు. ఏలూరు పవర్ పేట లోని ఉద్దరాజు రాజు రామం భవనం నుండి ప్రారంభమైన యాత్రను సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్. లింగరాజు, సీనియర్ నాయకులు కంది విశ్వనాధం రైతు సంఘం జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 3న ఏలూరులో జరుగుతున్న హలో రైతన్న – చలో ఏలూరు కార్యక్రమం సందర్భంగా మధ్యాహ్నం 2 గంటలకు జూట్ మిల్లు సెంటర్ నుండి రైతు మహా ప్రదర్శన అనంతరం 3 గంటలకు జిల్లా కలెక్టరేట్ వద్ద ఉన్న ఇండోర్ స్టేడియం గ్రౌండ్ లో బహిరంగ సభ జరుగుతుందని చెప్పారు. అన్ని పంటల రైతులు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. అఖిల భారత రైతు సంఘం నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. అన్ని పంటల రైతులకు కనీస ధరలు రాక నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. స్వామినాధన్ కమిషన్ సిఫార్సులను అమలు చేసి మద్దతు ధరలు పెంచాలని డిమాండ్ చేశారు. పొగాకు, ఆక్వా, ఆయిల్ పామ్, కోకో, వరి, కూరగాయలు, పాడి,పౌల్ట్రీ తదితరు అన్ని పంటల రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి ఎన్ వి డి ప్రసాద్, పంపన రవికుమార్, ఎస్.సాయి కృష్ణ, కోటేశ్వరరావు పలువురు రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

ఏడుగురు ప్రయాణికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఐదుగురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని వెంటనే సమీపంలోని ఆస్పత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. 22 మంది ప్రయాణికులు స్వల్ప గాయాలతో ఈ ప్రమాదం నుండి ప్రాణాలతో బయటపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, ÷ర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ప్రమాదానికి అతివేగమే కారణమా లేక డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడం వల్ల జరిగిందా అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదంతో ఆ ప్రాంతంలో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతుల కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

రాష్ట్రాభివృద్ధితో తెలుగువారిని అందలం ఎక్కించటమే కూటమి లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

సైదాపురం, కలవాయి మండలాలను కూడా నెల్లూరు జిల్లాలో కలిపాం. ప్రజల అభీష్టం ప్రకారమే పరిపాలన జరగాలి. పెత్తందారీ వ్యవస్థకు చోటు లేదు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా ఆశాస్త్రీయంగా జరిగినల్లాల విభజనను సవరించాం. ప్రజల జీవితాల్లో శాశ్వతంగా వెలుగు నింపాలనే లక్ష్యంతోనే పనిచేస్తున్నాం. సామాజిక బాధ్యతగానే ప్రతీ నెలా 1వ తేదీన కనీస అవసరాలు తీర్చుకోలేని ఆపన్నులకు పెన్షన్ అందిస్తున్నాం. వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులు సహా 28 కేటగిరీల లబ్దిదారులకు పెన్షన్లు అందిస్తూ వారిని ఆదుకుంటున్నాం. పేదల జీవన ప్రమాణాలను పెంచాలనే లక్ష్యంతో పీ4 కార్యక్రమాన్ని కూడా అమలు చేస్తున్నాం. ఇప్పటి వరకూ రూ.68,598 కోట్ల మేర పెన్షన్ల కింద కూటమి ప్రభుత్వం పంపిణీ చేసింది. ప్రతీ నెలా 62.20 లక్షల మందికి రూ.2,712 కోట్లు పెన్షన్లకు చెల్లిస్తున్నాం.' అని సీఎం అన్నారు. గడిచిన రెండేళ్ల ప్రయాణంలో రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయటంతో పాటు వ్యవస్థలను గాడిలో పెట్టామని, సంక్షోభాలు, సమస్యలను దాటుకుని ప్రజలకు మేలు చేసేలా అనునిత్యం పనిచేస్తున్నామని అన్నారు. 'గత పాలకులు ఐదేళ్ల పాటు విధ్వంసం చేశారు... రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. రెండేళ్ల లోనే అన్ని పనులూ చేసేశామని మేం చెప్పటం లేదు. కానీ శుభారంభం చేశాం. గత అవినీతి పాలనను మార్చి రాష్ట్రంలో మళ్లీ సుపరిపాలన తీసుకువచ్చాం. మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ఆన్‌లైన్‌లో సేవలను అందిస్తూ ప్రజల చేతిలోకి పౌర సేవలను తీసుకువచ్చాం. కేంద్ర ప్రభుత్వ సహకారంతో సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు అందించగలుగుతున్నాం. తల్లికి వందనం, స్త్రీశక్తి, దివ్యాంగ శక్తి, మత్స్యకారుల సేవలో, ఆటో డ్రైవర్ల సేవలో లాంటి వివిధ పథకాలను అమలు చేశాం. పేదల జీవన ప్రమాణాలు పెంచి వారికి అండగా నిలవాలనేది కూటమి ప్రజా ప్రభుత్వ లక్ష్యం. సంపన్నులైన 10 శాతం మంది అట్టడుగు స్థాయిలో ఉన్న 20 శాతం మంది పేదలను ఆదుకునేలా పీ4 కార్యక్రమం చేపట్టాం. ఆర్థిక అసమానతలు తొలగించి మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు నా జీవితాన్ని అంకితం చేశాను. లక్ష మందికి పైగా మార్గదర్శులు, 10 లక్షలకు మందికి పైగా బంగారు కుటుంబాలను దత్తత తీసుకుని అన్ని విధాలా సహకారం అందిస్తున్నారు. మహిళలను పారిశ్రామిక, వ్యాపార వేత్తలుగా తయారు చేసేందుకు వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్ కార్యక్రమం చేపట్టాం. పొదుపు ఉద్యమంలో మన డ్వాక్రా మహిళలు దేశానికే ఆదర్శంగా నిలిచారు. అందుకే బ్యాంకులు కూడా డ్వాక్రా మహిళలకు పెద్ద ఎత్తున రుణాలు అందించేందుకు ముందుకు వస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రకృతితో కూడిన అభివృద్ధే శాశ్వతం

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో కొత్తగా అభివృద్ధి చేసిన 18 నగర వనాలు, ఎకో పార్కులు, కమ్యూనిటీ బేస్డ్ ఎకో టూరిజం ప్రాజెక్టులను బుధవారం మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ గా ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. వర్చువల్ గా ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఆనం రాంనారాయణరెడ్డి అనగాని సత్యప్రసాద్, సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "నగరాలు, పట్టణాలు శరవేగంగా విస్తరిస్తున్న ప్రస్తుత తరుణంలో ఈ నగర వనాలు పట్టణాలకు గ్రీన్ లంగ్స్ లాగా పని చేస్తూ.. పర్యావరణ సమతుల్యతను కాపాడతాయి. కేంద్ర ప్రభుత్వ 'నగర వన యోజన' నిధులతో పాటు స్థానిక నిధులను సమకూర్చుకుంటూ రూ. 36 కోట్ల భారీ వ్యయంతో ఈ ప్రాజెక్టును సిద్ధం చేశాం. ఒక్కో నగర వనాన్ని సుమారు 50 హెక్టార్ల విస్తీర్ణంలో, రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మించాం. కొడూరు, కైలాసగిరి, మదనపల్లెలలో ప్రత్యేకంగా ఎర్రచందనం పరిరక్షణ పార్కులను ఏర్పాటు చేశాం. మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయ జ్ఞానాన్ని చాటి చెప్పేలా, జీవవైవిధ్య పరిరక్షణే ధ్యేయంగా నక్షత్ర వనాలు, రాశి వనాలను అభివృద్ధి చేశాం. ఈ పార్కులు కేవలం పచ్చదనాన్ని ఇవ్వడమే కాకుండా, ప్రజల శారీరక, మానసిక ఉల్లాసానికి కేంద్రాలుగా నిలవనున్నాయి. ఇందులో పక్షుల ఆవాసాలు, బోటింగ్, కయాకింగ్ (చిన్న పడవలు నడపడం), ట్రెకింగ్ పాయింట్లు, యోగా కేంద్రాలు, ఓపెన్ జిమ్‌లు వంటి ఎన్నో ప్రత్యేక ఆకర్షణలను అందుబాటులోకి తీసుకొచ్చాం. కాంక్రీట్ జంగిల్‌గా మారుతున్న ఆధునిక నగరాలలో, అలసిన మనుషులకు ఈ నగర వనాలు ప్రకృతిలోని ప్రశాంతతను పరిచయం చేస్తాయి. ఇవి కేవలం నేటి అవసరాల కోసమే కాదు, రాబోయే తరాల కోసం మనం అందిస్తున్న పచ్చని వారసత్వం. ప్రతి ఒక్కరూ వీటిని కాపాడుకుంటూ, మరింత పచ్చని, పరిశుభ్రమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగస్వాములు కావాలి' అని పిలుపు నిచ్చారు. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ "నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఉన్న నగర వనాన్ని స్వయంగా వెళ్లి పరిశీలించాను. పచ్చదనం, ప్రశాంతతో పాటు ఏర్పాటు చేసిన అత్యాధునిక వసతులు కుటుంబంతో కలిసి సమయం గడపడానికి ఎంతో అద్భుతంగా ఉన్నాయి. నగర వనానికి సమీపంలోనే ఉన్న గుట్టను, దానిపై వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానాన్ని ఈ పార్కుతో అనుసంధానం చేస్తే బాగుంటుంది. పార్కును, గుట్టను కలిపి ట్రెకింగ్ పాయింట్ గా అభివృద్ధి చేస్తే, అది నగరవాసులకు ఒక సరికొత్త ఆధ్యాత్మిక, సాహస పర్యాటక అనుభూతిని అందిస్తుంద"న్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి, గౌతు శిరీష, డా. బి.వి.జయనాగేశ్వర రెడ్డి, డా.పార్థసారధి, మహమ్మద్ షాజహాన్ బాషా, అటవీ పర్యావరణశాఖల ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, పీసీసీఎఫ్ పి.వి.చలపతిరావు, అటవీశాఖ సలహాదారు మల్లిఖార్జునరావు, సీసీఎఫ్ వైల్డ్ లైఫ్ ఎన్. నాగేశ్వరరావు, ఐ.టి. అడ్వైజర్ పి. నాగేశ్వరరావు, డి.సి.ఎఫ్. ఎ.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

వీబీ-జీ-రామ్-జీ పథకానికి నేడు శ్రీకారం

మొదటిపేజీ తరువాయి

అదేరోజు జిల్లాలో కొత్త పథకం అమలులోకి రానుంది.మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం.. బుధవారం నుంచి 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్, అజీవిక మిషన్ గ్రామీణ్ (వీబీ-జీ-రామ్-జీ)'గా మారింది. వలసలకు అడ్డుకట్ట వేస్తూ 2006లో కేంద్ర ప్రభుత్వం గ్రామీణులకు పనులు కల్పిస్తూ తీసుకొచ్చిన ఎంజీ ఎన్ఆర్ఈజీఎస్ మంగళవారంతో ముగిసింది. బుధవారం నుంచి వీబీ-జీ-రామ్-జీ అమల్లోకి వస్తున్నా.. గురువారం తిరుపతి జిల్లాలోని ఓబులవారిపల్లె మండలం ముక్కావారిపల్లె పంచాయతీ మంగంపేటలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, కేంద్ర మంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, కమలేష్ పశ్వాన్, పెమ్మసాని చంద్రశేఖర్ ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. కాగా, ప్రతి మండలం లోనూ ఒక పంచాయతీలో.. వీబీ-జీ-రామ్-జీ పథకాన్ని బుధవారం నుంచి అమలు చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. కేంద్ర ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా)ద్వారా కొత్త పథకాన్ని కొనసాగించనున్నారు. ఇందుకోసం డ్వామా అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. కాగా, ఇప్పటి వరకు కూలీలకు తప్పనిసరిగా వంద రోజుల ఉపాధి పనులు కల్పిస్తున్నారు. వీబీ-జీ-రామ్-జీ పథకంలో జాబ్ కార్డు కలిగి ఉండి ఉపాధి పనులకు వచ్చే ప్రతి కుటుంబానికి ఏటా 125 పనిదినాలు కల్పిస్తారు. రెండు వారాలకు ఒకసారి ఆన్‌లైన్ ద్వారా నగదు చెల్లిస్తారు. ఒకవేళ చెల్లింపుల్లో జాప్యం జరిగితే, ప్రత్యేక పరిహారం చెల్లిస్తారు. ఆరు నెలలకు ఒక సారి సామాజిక తనిఖీలు నిర్వహిస్తారు. క్షేత్ర స్థాయిలోని లోపాలు ఎప్పటికప్పుడు సవరించడానికి కూలీల నుంచి ఫిర్యాదుల స్వీకరణ, త్వరతగతిన పరిష్కారం చేపట్టనున్నారు. పశువుల కొట్టాలు, కంపోస్టు పిట్స్, అమృత్/మినీ అమృత్ సరోవర్లు, పశువులకు చెరువులు, పూడికతీత, పునరుద్ధరణ, చెక్‌డ్యాంల పూడికతీత, ఫీడర్లు, ఫీల్డ్ ఛానెళ్లు, తవ్విన చెరువులు, చేపల చెరువులు, పశుమేత అభివృద్ధి, ఇంకుడు కుంటలు, మేజిక్ కాలువలు, రీ బుష్ ఎ÷-లాంటేషన్, కొత్త చెక్ డ్యాంలు, ఎ÷-లాంటేషన్, నర్సరీలు, సీసీ రోడ్లు, అప్రోచ్ రోడ్లు, బీటీ రోడ్లు, ట్రెంచ్‌లు తదితర పనులు చేపట్టనున్నారు. ఈ పనులను చూస్తుంటే.. రైతులకు పాక్షికంగా మేలు చేసేలా ఉంది.

మొదటిపేజీ తరువాయి

తమిళనాడులో టివికె ప్రభుత్వ కూల్చివేతకు కుట్ర

టీవీకే ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలో మాజీ మంత్రి సెంథిల్ బాలాజీ పాత్రపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తమిళనాడు ఇంటెలిజెన్స్ అధికారులు ఈ కుట్రపై దర్యాప్తు చేపట్టారు. టీవీకే పార్టీ ఎమ్మెల్యే ఎన్ ఇళయరాజా కొద్దిరోజుల క్రితం చెన్నై పోలీసులను ఆశ్రయించారు. చెన్నైకి చెందిన ఐపీడీఎస్ కన్‌స్టలెన్సీ ఫామ్ ఉద్యోగిపై ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదులో.. 'తమిళనాడు అసెంబ్లీ స్పీకర్ జేసీడీ ప్రభాకర్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టమని ఐపీడీఎస్ కన్‌స్టలెన్సీ ఫామ్‌కు చెందిన వ్యక్తి నాతో చెప్పాడు. అలా చేస్తే 35 కోట్ల రూపాయలు ఇస్తానన్నాడు. ఈ ఆఫర్ గురించి ఎవరితోనూ మాట్లాడవద్దని చెప్పాడు' అని పేర్కొన్నాడు. ఎమ్మెల్యే ఫిర్యాదుతో పోలీసులు ఐపీడీఎస్ కన్‌స్టలెన్సీ ఫామ్ ఉద్యోగిని అరెస్ట్ చేశారు. అతడు మాజీ మంత్రి సెంథిల్ బాలాజీకి అత్యంత సన్నిహితుడని తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే మాజీ మంత్రి పాత్రపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇక, ఈ వ్యవహారంపై తమిళనాడు మంత్రి సీటీ నిర్మల్ కుమార్ స్పందించారు. సెంథిల్ బాలాజీపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. నిర్మల్ కుమార్ మాట్లాడుతూ.. 'సెంథిల్ బాలాజీతో సన్నిహిత సంబంధాలు ఉన్న వ్యక్తులు ఈ వ్యవహారంలో నేరుగా పాలుపంచుకున్నారు. వారిపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. కుట్రలో భాగం అయిన ప్రతి ఒక్కరినీ అరెస్ట్ చేయాలి. ఇలాంటి దుర్మార్గపు చర్యలకు ముగింపు పలకాలి' అని అన్నారు.

హీరో మోటార్స్ సంస్థ గ్లోబల్ పార్ట్స్ సెంటర్ 2.0 ప్లాంట్ కు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ...

హీరో మోటార్స్ వ్యవస్థాపక ఛైర్మన్ బ్రిజ్ మోహన్ లాల్ ముంజాల్ పారిశ్రామిక వేత్తగా జాతి నిర్మాణానికి సహకరించిన గొప్ప వ్యక్తి. ఏ ా లో మోటార్స్ సంస్థ వేరే రాష్ట్రంలో ప్లాంట్ పెట్టాలనుకుంటే వారితో ప్రత్యేకంగా చర్చించి ఏపీలో ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు ఒప్పించాం. 2018లో తిరుపతిలో శంకుస్థాపన చేసిన హీరో మోటార్స్ ప్లాంట్ ఇప్పుడు పెద్ద ఎత్తున వాహనాలను ఉత్పత్తి చేస్తోంది. ఇవ్వడు వీడా పేరుతో ఎలక్ట్రిక్ టూవీలర్లను ఉత్పత్తి చేయడం సంతోషంగా ఉంది. ఏ ా లో సంస్థకున్న అన్ని ఉత్పత్తి కేంద్రాల కంటే శ్రీసిటీలోని యూనిట్ ను ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి చేయాలి.ప్లాంట్ ఏర్పాటులో ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం సహకరిస్తుంది. త్వరితగతిన ప్రాజెక్టు యూనిట్ ను పూర్తి చేసి ఉత్పత్తి ప్రారంభించాలి.హీరో సంస్థ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ పవన్ ముంజాల్ చెప్పిన విధంగా రూ.3,200 కోట్ల పెట్టుబడులకు సంబంధించిన పనులు కూడా ప్రారంభించాలని కోరుతున్నా. భవిష్యత్ అంతా ఈవీలదే. డిమాండ్ కు తగ్గట్టు ఈవీల ఉత్పత్తికి హీరో సంస్థ సిద్ధంగా కావాలి. ఇవాళ గ్లోబల్ పార్ట్స్ సెంటర్ 2.0 శంకుస్థాపన చేసుకోవడం ఆనందంగా ఉంది. ఏపీ గ్రీన్ ఎనర్జీ రంగంలో 160 గిగా వాట్ల ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాం.. ఇప్పటికే 100 గిగా వాట్ల విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన ఒప్పందాలు కుదుర్చుకున్నాం. హీరో సంస్థలో పని చేసే ఉద్యోగుల్లో 40 శాతం మంది మహిళలే ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ మహిళలు కష్టపడి పని చేస్తారు. త్వరగా నేర్చుకుంటారు.రాష్ట్రంలో పారి శ్రామికా భివృద్ధికి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నాం. రాష్ట్రంలో ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేస్తున్నాం.ఏపీలో రోడ్, రైలు, వాటర్, ఎయిర్ కనెక్టివిటీ చక్కగా ఉంది. సాగునీటి తో పాటు పరిశ్రమలకు నీళ్లు అందించేలా కార్యాచరణ చేపట్టాం. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిలో రైతులను భాగస్వాములను చేస్తున్నాం. మరావతి రైతులను రాజధాని అభివృద్ధిలో భాగస్వాములను చేశాం. పరిశ్రమలతో ఒప్పందాలు కుదుర్చుకోవడంతోపాటు.. ఆ పరిశ్రమల ఏర్పాటుకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తాం.పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. డేటా సెంటర్లు వస్తున్నాయి.వనరులను దృష్టిలో పెట్టుకుని డేటా సెంటర్ల ఏర్పాటు విషయంలో ఆచి తూచి వ్యవహరిస్తాం.ఇటీవలే జొన్నగిరిలో గోల్డ్ ఫీల్డ్ ను ప్రారంభించాం. ఏపీలో అన్ని రకాల ఖనిజాలు లభ్యమవుతాయి. అమరావతిలో క్వాంటం కంప్యూటర్ కేంద్రం గా మారుతుంది. ఎల్లుండి కడపలో రాయల సీమ స్టీల్ ప్లాంట్ ప్రారంభించబోతున్నాం. గ్రీన్ ఎనర్జీ, పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి రంగాలపై ఫోకస్ పెట్టాం. తిరుపతిలోని మహిళా పోలీసులకు టూవీలర్ ఈవీలను ఇవ్వడానికి ముందుకు వచ్చిన హీరో మోటార్స్ సంస్థకు ధన్యవాదాలు.ఏ ా 4 విధానం ద్వారా ధనికులు పేదవారిని ఆదుకునేలా మేం చేపట్టిన కార్యక్రమం సక్సెస్ అయింది. సంపద సృష్టిస్తూనే అందులో పేదలకు ఫలాలు దక్కాలనే దిశగా మా ప్రభుత్వం పని చేస్తోంది.అసమానతలు లేని సమాజం కోసం అందరం కృషి చేయాలి. ఏ ఏ లో ఒన్ ఫ్యామ్లీ-ఒన్ ఎంటర్ ప్రెన్యూర్ నినాదంతో పని చేస్తున్నాం. డ్వాక్రా మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతున్నారు.పొదుపు చర్యల్లో ఏపీలోని డ్వాక్రా మహిళలు దేశానికే ఆదర్శంగా ఉన్నారు.



ప్రజాసీమ

ఎస్ఐఆర్ ప్రక్రియపై వైసీపీ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన

- సమన్వయకర్త ఎస్.నిసార్ అహమద్ ముమ్మర పర్యటన

మదనపల్లె (ప్రజా సీమ) :

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిజన్ – ఎస్.ఐ.ఆర్) కార్యక్రమంలో భాగంగా మదనపల్లె నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలను నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.నిసార్ అహమద్ పరిశీలించారు.ఇందులో భాగంగా బుధవారం మదనపల్లె పట్టణంలోని 18వ వార్డు పరిధిలోని 158,160 పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు,బూత్ స్థాయి ప్రతినిధులు (బీఎల్ఏలు),కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ఎస్.ఐ.ఆర్ ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్.నిసార్ అహమద్ మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ విజయవంతం కావడంలో బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్ఓలు), బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) అత్యంత కీలకమైన బాధ్యత నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఓటరిని గుర్తించి,వారి వివరాలను సక్రమంగా నమోదు చేయడంలో వీరి పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో దరఖాస్తుల డిజిటైజేషన్ ప్రక్రియ ఆశించిన స్థాయిలో సాగడం లేదని,దీనివల్ల అర్హులైన పలువురు ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలందరికీ తగిన అవకాశం కల్పించే ఉద్దేశ్యంతో ఎస్ఐఆర్ ప్రక్రియ గడువును మరింత పొడిగించాలని ఎన్నికల సంఘం మరియు సంబంధిత అధికారులను కోరారు.మాజీ వైస్ చైర్మన్ నూర్ అజామ్ మాట్లాడుతూ ప్రజలకు ఈ ప్రక్రియలో ఎలాంటి సందేహాలు లేదా ఇబ్బందులు ఎదురైనా మదనపల్లె అవెన్యూ రోడ్డులోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎస్.ఐ.ఆర్ వార్ రూమ్ను సంప్రదించాలని సూచించారు.అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రజలు కూడా చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా వెంటనే తమ దరఖాస్తులను పూర్తి చేసి సమర్పించాలని విజ్ఞప్తి చేశారు.పార్టీ మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్.రెడ్డి మాట్లాడుతూ, ఫారం-6,7,8 మరియు ఫారం-6ఎలను గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్.రెడ్డి,మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ నూరే ఆజాం,నాయకులు ఈశ్వర్ నాయక్,బూత్ కమిటీ అధ్యక్షులు ఎన్.నవాజ్,గ్రానైట్ మహేష్, నాగమణి, అమ్మాజాన్,బూత్ స్థాయి ప్రతినిధులు (బీఎల్ఏ లు),పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసాతో లబ్ధిదారుల జీవితాల్లో వెలుగులు

- ఏపీలో పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు

- తెలుగుదేశం యువనేత నాగూర్ వలి స్పష్టం

మదనపల్లె (ప్రజా సీమ) :

సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేయడంలో ఏపీ ముందు వరుసలో నిలుస్తోందని తెలుగుదేశం యువనేత,ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆప్ శేనా) స్పష్టం చేశారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశాల మేరకు బుధవారం 14వ వార్డు పరిధిలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన అనుభవంతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని,సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలతో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని కొనియాడారు. ముఖ్యంగా ప్రతినెల 1వ తేదీ వృద్ధులు,దివ్యాంగులు,వితంతువులు,ఒంటరి మహిళలు,దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు పెన్షన్లను అందజేస్తూ వారికి అండగా నిలుస్తున్నామన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను సకాలంలో అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనేనన్నారు.రాష్ట్ర అభివృద్ధి,ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని స్పష్టం చేశారు.14వ వార్డు పరిధిలో అర్హులందరికీ ప్రభుత్వ పథకాల లబ్ధిని చేకూరుస్తున్నామని వెల్లడించారు.

సమాజానికి వెన్నుముక బీసీ లే,,

ఆడబిడ్డలు అన్ని రంగాలలో ముందంజలో ఉండాలి,,

రాష్ట్రంలో విద్యా శాఖ కు మంచి రోజులు

అన్ని విధాల పాఠశాలల అభివృద్ధి కి అండగా ఉంటాం,,

రాజంపేట టిడిపి ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు

నందలూరు(ప్రజా సీమ)

బీసీ అంటే బ్యాక్ వర్డ్ క్లాసెస్ కాదు,బీసీ అంటే బ్యాక్ బోన్ క్లాసెస్ అని, వీరు సమాజానికి వెన్నెముక లాంటివారనీ రాజంపేట నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. బుధవారం నందలూరు మండల పరిధిలోని మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ బాలికల పాఠశాల నందు జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విద్యకు చిరునామా మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలలు అని , బీసీ అంటే బ్యాక్ వర్డ్ క్లాసెస్ కాదని,బీసీ అంటే బ్యాక్ బోన్ క్లాసెస్ మీరు సమాజానికి వెన్నెముక లాంటివారూ అని అలాంటి క్యాస్ట్ కు ఎల్లప్పుడూ అండ దండలు అందించే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. బీసీ బిడ్డల ఉజ్వల భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నిర్వహిస్తున్నారని, విద్యాశాఖ మంత్రిగా భవిష్యత్ తరాలకు వారధిగా నారా లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్నారని,ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో ప్రతి ప్రభుత్వ పాఠశాల కొత్త రూపం సంతరించుకుందని జగన్ మోహన్ రాజు తెలియజేశారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా సబిత బీసీలకు కావలసిన అన్ని సంక్షేమ సదుపాయాలను కల్పిస్తున్నారని, ఇక్కడి పాఠశాలకు సీట్లు కావాలంటే పోటీలు పడడంతో పాటు ఎమ్మెల్యేలు ఎంపీలు కూడా సిఫారసులు చేసే స్థాయిలో ఇక్కడి విద్య ఉందని, ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని,ప్రభుత్వానికి పాఠశాలలకు మంచి పేరు తీసుకు రావాలని తెలియజేశారు. పాఠశాలలకు కావాల్సిన సహాయ సహకారాలు అందించడంలో తాము ఎల్లప్పుడూ ముందుంటామని, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రతి ఒక్క విద్యార్థి గొప్ప స్థాయికి ఎదిగేలా పాఠశాల యాజమాన్యం ముందుండి నడిపించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి బీసీ బిడ్డ అత్యున్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు జగన్ మోహన్ రాజు తెలియజేశారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీతో పాటు ఇటీవల రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు చమర్తి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఉపాధ్యాయ సిబ్బంది, మరియు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వద్దు - నిండు ప్రాణమే ముద్దు

- వాహనదారులు హెల్మెట్,సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి

- జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి సూచనలు

మదనపల్లె (ప్రజా సీమ) :

మానవ జీవితం ఎంతో అమూల్యమైందని, చిన్నపాటి నిర్లక్ష్యంతో ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ప్రజలను కోరారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ హెల్మెట్,సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపడం,మైనర్లకు స్టీరింగ్ ఇవ్వడం వల్ల కఠిన చర్యలు ఎదుర్కోక తప్పదు.మరోవైపు అరచేతిలో ఉండే స్మార్ట్ఫోన్తోనే సైబర్ నేరగాళ్లు పొంచి ఉన్నారని,అపరిచిత లింకులు క్లిక్ చేయడం,ఓటీపీలు చెప్పడం చేయరాదని,ఒకవేళ మోసపోతే వెంటనే 1930కి కాల్ చేయాలని ఆయన స్పష్టం చేశారు.యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,సమాజంలో ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే 1098కి,మహిళలు ఆపదలో ఉంటే తక్షణ సహాయం కోసం 112కి డయల్ చేసి పోలీసు సేవలను వినియోగించుకోవాలని సూచించారు.చట్టాలను గౌరవిస్తూ సురక్షిత అన్నమయ్య జిల్లా సాధనలో అందరూ భాగస్వామ్యులు కావాలని పేర్కొన్నారు.

జక్రియా పాత్రికేయ వృత్తిలో మీ సేవలకు షుక్రియా

83వ జన్మదిన వేడుకలను జరుపుకున్న పాత్రికేయుడు జక్రియ

83వ జన్మదిన వేడుకలతో పాటు 47 ఏళ్ల పాత్రికేయ ప్రస్థానానికి ఘన సత్కారం

జక్రియాకు వైఎస్సార్సీపీ నాయకుల జన్మదిన శుభాకాంక్షలు

పీలేరు ప్రజాసీమ :

జక్రియా 83 ఏళ్ల వయసులో పాత్రికేయ వృత్తిలో మీరు చేస్తున్న సేవలు షుక్రియా అంటూ పీలేరు పట్టణంలోని నాయకులు, పాత్రికేయులు, శ్రేయోభిలాషులు, పాఠకులు ఘనంగా సీనియర్ పాత్రికేయులు, నేటి దినపత్రిక సూర్య పీలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఇబ్రహీం అలియాస్ జక్రియాకు షుక్రియా అంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.సీనియర్ పాత్రికేయులు ఇబ్రహీం (జిక్రియా) 83 సంవత్సరాలు పూర్తి చేసుకుని 84వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా, అలాగే పాత్రికేయ రంగంలో నిరంతరాయంగా 47 సంవత్సరాల సేవలను పూర్తి చేసుకుని 48వ సంవత్సరంలోకి ప్రవేశించిన సందర్భంగా పీలేరు పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పీలేరు ఎంపీపీ సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వైఎస్సార్సీపీ ఎస్టీ సెల్ మండల కన్వీనర్ కాలనీ చిన్న, మాజీ ఎంపీటీసీ నాగరాజు నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జక్రియాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, సమాజానికి నిజాయితీతో కూడిన సమాచారాన్ని అందించడం పాత్రికేయుల ప్రధాన బాధ్యత అని, ఆ బాధ్యతను జక్రియా నాలుగు దశాబ్దాలకు పైగా ఎంతో నిబద్ధతతో నిర్వర్తిస్తున్నారని కొనియాడారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, సామాజిక అంశాలపై నిరంతరం స్పందించడం, గ్రామీణ ప్రాంతాల వార్తలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఆయన పాత్రికేయ రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు.ప్రస్తుతం కూడా అదే అంకితభావంతో వార్తా సేకరణ చేస్తూ యువ పాత్రికేయులకు ఆదర్శంగా నిలుస్తున్నారని, ఆయన సేవలు మరెన్నో సంవత్సరాలు కొనసాగాలని ఆకాంక్షించారు. 83 ఏళ్ల వయస్సులోనూ అదే ఉత్సాహంతో పాత్రికేయ వృత్తిని కొనసాగించడం అభినందనీయమని, సమాజానికి ఆయన అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని అన్నారు.జిక్రియా మాట్లాడుతూ, తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు, నాయకులు, మిత్రులు, పాత్రికేయులు మరియు అభిమానులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా భవిష్యత్తులో కూడా నిష్పాక్షికంగా వార్తలను అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వీరమోహన్, అయాసాబ్, హయాత్, నాగార్జున తదితరులు పాల్గొని జిక్రియాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రజాసీమ

తాడేపల్లిలో వైఎస్సార్‌సీపీ అధినేత జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన హరి ప్రసాద్ రెడ్డి..

పీలేరు ప్రజాసీమ :

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పబ్లిసిటీ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ హరి ప్రసాద్ రెడ్డి బుధవారం తాడేపల్లిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సంద ర్భంగా రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు, పార్టీ సంస్థాగత బలోపేతం, ప్రజా సమస్యలపై పార్టీ చేపడుతున్న పోరాటాలు, రానున్న రాజకీయ, ప్రజా కార్యక్రమాలపై విస్తృతంగా చర్చిం చినట్లు తెలిసింది. పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడం, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజల్లో పార్టీ సిద్ధాంతాలను మరింత విస్తృతంగా తీసుకెళ్లే అంశాలపై కూడా అభిప్రాయాలు పంచుకున్నారు.ఈ సందర్భంగా హరి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వం పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని కల్పిస్తుందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తుందని పేర్కొన్నారు.అలాగే పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని, రానున్న కార్యక్రమాలను విజయవంతం చేయడానికి అందరూ సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చినట్లు తెలిపారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి



సిద్ధవటం(ప్రజా సీమ)

ఆత్మకూరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి గారితో కలిసి ఆత్మకూరు నియోజ కవర్గం ఏఎస్ పేట మండలం శ్రీ కొలను గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం జరిగింది,విలేజ్ క్లినిక్ ప్రారంభించడం, ఎన్టీఆర్ భరోసా పించన్లు పంపిణీ, శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి దేవస్థానం శంకుస్థాపన కార్యక్రమాలలో మంత్రివర్యులతో పాటు పాల్గొనడం జరిగిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఆత్మకూరు నియోజవర్గ పరిశీలకుల, శనివారపు మోహన్ రెడ్డి, పాల్గొనడం జరిగిందని తెలిపారు సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా చేపడుతుందని గ్రామాలలో ప్రజలకు అందుబాటులోకి హెల్త్ క్లినిక్ సెంటర్ ఏర్పాటు చేయడం అయినదని , గ్రామంలో గంగమ్మ దేవస్థానం నిర్మాణం కొరకు 40 లక్షల రూపాయలు శ్రీవాణి ట్రస్టు ద్వారా మంజూరు చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని, గ్రామంలో మంత్రితో పాటు ఎన్టీఆర్ భరోసా పించన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషకరంగా ఉందని నిరుపేదల ప్రజలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

సూర్యనారాయణ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మోహన్ రెడ్డి

సిద్ధవటం ప్రజా సీమ

కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ బద్వేల్ నియోజకవర్గ నాయకులు శ్రీ మంచూరు సూర్యనారాయణ రెడ్డి గారిని తెలుగుదేశం పార్టీ స్టేట్ కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి గారు బద్వేలు లోని వారి నివాసంలో బుధవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి బొకే ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ బుధవారం పుట్టినరోజు జరుపుకుంటున్న డిసిసిబి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశామన్నారు. పార్టీ అండదండలు ఆయన పైన మెండుగా ఉండాలని ఆయనకు మరెన్నో మంచి మంచి పదవులు గౌరవము దక్కాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారికి స్వీట్ తినిపించడం జరిగింది అని అన్నారు.

సాంకేతిక విద్యలో మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీది ప్రత్యేక స్థానం

- బీటెక్,ఇతర కోర్సులలో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం
- దేశంలో అగ్రగామి సంస్థగా గుర్తింపు
- రిజిస్ట్రార్ ప్రదీప్ కుమార్,వైస్ ఛాన్సలర్ సి.యువరాజ్ వెల్లడి

మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో 2026--27 విద్యా సంవత్సరానికి యూజీ,పీజీ కోర్సుల ప్రవేశాలు ప్రారంభమైనట్లు యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య,అత్యాధునిక మౌలిక సదుపాయాలు,పరిశ్రమలకు అనుసంధానమైన బోధన,ఉత్తమ ప్లేస్‌మెంట్ అవకాశాలతో మిట్స్ దేశంలో గుర్తింపు పొందిన ప్రముఖ విద్యాసంస్థగా కొనసాగుతోందని పేర్కొన్నారు. యూనివర్సిటీలో బీటెక్, ఎం.టెక్, బీబీఏ,బీసీఏ,ఎంబీఏ,ఎంసీఏ మరియు పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశాలు అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు.ప్రతిభ ఆధారంగా విద్యార్థులకు 100 శాతం వరకు స్కాలర్‌షిప్‌లు,అర్హతకు అనుగుణంగా ఫీజు రాయితీలు కల్పిస్తున్నట్లు తెలిపారు.గత మూడు సంవత్సరాల్లో 5,895 ప్లేస్‌మెంట్ ఆఫర్లు లభించగా, 3,854 మంది విద్యార్థులు ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ కంపెనీలలో ఉద్యోగాలు సాధించారని,ఇటీవల సి.ఎస్.ఈ విద్యార్థిని టి.ఆర్.దీక్ష అమెజాన్‌లో రూ.29.53 లక్షల వార్షిక వేతన ప్యాకేజీతో ఉద్యోగం సాధించడం విశేషమని పేర్కొన్నారు.ఈ అకాడమిక్ ఇయర్ కు బీటెక్ నందు సివిల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్, మెకానికల్ ఇంజినీరింగ్, బయో ఇన్ఫర్మాటిక్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (ఏఐ మరియు రోబోటిక్స్) ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్,కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (ఏఐ మరియు డేటా సైన్స్), కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (ఏఐ మరియు మెషిన్ లెర్నింగ్),కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సైబర్ సెక్యూరిటీ) లకు ప్రవేశాలు ప్రారంభ మయ్యాయని ఆయన అన్నారు.ఇతర కోర్సులు బీబీఏ మరియు బీసీఏలు కూడా ఉన్నాయని ఆయన అన్నారు.అంతర్జాతీయ విశ్వ విద్యాలయాలతో అవగాహన ఒప్పందాలు (ఎంఓయులు),ఇంటర్న్‌షిప్‌లు,విదేశీ విద్య అవకాశాలు,ఆధునిక ప్రయోగశాలలు, పరిశోధనకు అనుకూల వాతావరణం మిట్స్ ప్రత్యేకతలని తెలిపారు.అనంతరం యూనివర్సిటీ వైస్ ఛాన్సులర్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ దేశంలో అత్యుత్తమ ఉన్నత విద్యా సంస్థలలో ఒకటిగా తన ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకుంటూ విద్యా రంగంలో విశిష్ట సేవలను అందిస్తోందని,1998లో స్థాపించబడిన ఈ విశ్వవిద్యాలయం,గత 28 సంవత్సరాలుగా నాణ్యమైన విద్య, పరిశోధన,ఆవిష్కరణలు మరియు పరిశ్రమల అనుసంధానంతో విద్యార్థులను ప్రపంచస్థాయి నైపుణ్యాలతో తీర్చిదిద్దుతోందన్నారు.విశ్వవిద్యాలయం స్థాపకులు మరియు ఛాన్సలర్ డాక్టర్ ఎన్. విజయ భాస్కర్ చౌదరి దూరదృష్టి, సమర్థవంతమైన నాయకత్వంలో మిట్స్ దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందిన ప్రముఖ విద్యాసంస్థగా ఎదిగిందని అన్నారు.27 ఎకరాల విస్తీర్ణంలో సుందరమైన ప్రకృతి వాతావరణంలో విస్తరించి ఉన్న ఈ విశ్వవిద్యాలయం అత్యాధునిక ప్రయోగశాలలు, పరిశోధన కేంద్రాలు,డిజిటల్ తరగతి గదులు మరియు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను కలిగి ఉందిఅని, మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ ఏఐసీటీఈ (ఏఐసీటీఈ) అఖిల భారత సాంకేతిక విద్యా మండలి,న్యూఢిల్లీ ఆమోదం, న్యాక్ (నాక్) “ఎం” గ్రేడ్ గుర్తింపు,జాతీయ అక్రెడిటేషన్ మండలి (ఎన్‌బీఏ) గుర్తింపు,యూజిసి2(ఎఫ్) మరియు 12(బి)(యూజీసీ 2(ఎఫ్) అండ్ 12(బి) గుర్తింపు,ఎన్.ఐ ఆర్.ఎఫ్ ర్యాంకింగ్,ఐఎస్ఓ 21001:2018 సర్టిఫికేషన్ అలాగే ఏ.ఐ.యూ మరియు సి.ఐ.యూ సభ్యత్వాలను పొందడం ద్వారా తన విద్యా నాణ్యతను మరింత బలపరుచుకుందన్నారు.విద్యార్థులకు నాణ్యమైన బోధనతోపాటు పరిశోధన, ఆవిష్కరణలు, పరిశ్రమలతో అనుసంధానం ,అంతర్జాతీయ అవకాశాలు,ఉపాధి దిశగా ప్రత్యేక శిక్షణ అందిస్తూ దేశ విదేశాల్లో ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు సాధించేలా మిట్స్ నిరంతరం కృషి చేస్తోంది.మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉండి, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తూ భారతదేశంలోని అగ్రశ్రేణి విద్యాసంస్థలలో ఒకటిగా తనస్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంటోందన్నారు. 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు కొనసాగుతున్నాయని,అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా అడ్మిషన్ పోస్టర్లను యూనివర్సిటీ ప్రాంగణంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్, ప్లేసెమెంట్ ఆఫీసర్ ద్రుపద్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

ఇది పేదల ప్రభుత్వం

నిరుపేదలకు వైద్య సేవలు

సింగల్ విండో చైర్మన్ దశరథ రామానాయుడు

రాష్ట్ర, దూదేకుల సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్, డాక్టర్ వీరభద్రుడు

సిద్ధవటం ప్రజా సీమ)

సహకార వారోత్సవాలు సందర్భంగా మండల కేంద్రమైన సిద్ధవటం కో-ఆపరేటివ్ బ్యాంక్ ఆవరణంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి పేషెంట్లకు వైద్య సేవలు అందించారు ఈ సందర్భంగా రాష్ట్ర దూదేకుల కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు మాట్లాడుతూ సహకారం వారోత్సవాల సందర్భంగా సింగిల్ విండో అధ్యక్షులు దారపునేని దశరథ నాయుడు పిలుపు మేరకు వైద్య శిబిరం లో పాల్గొని పేషెంట్లకు బిపి, షుగర్, దీర్ఘకాలిక వ్యాధులు పరీక్షించి తగు సలహాలు సూచనలు అందించామన్నారు వారం రోజులు జరిగే సహకార వారోత్సవాల్లో భాగంగా వైద్య సేవలు అందించామన్నారు టిడిపి రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక కో-ఆపరేటివ్ బ్యాంకులలో ఇలాంటి సేవలు అందించడం చాలా సంతోషమని ఇలాంటి సేవలు గత ప్రభుత్వంలో అందించలేదని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం పట్ల పేద ప్రజలకు ఎంతో ఊరటగా ఉంటుందన్నారు, సింగిల్ విండో అధ్యక్షులు దశరథ నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంకులలో ఇలాంటి సేవలు అందించడం పట్ల రైతులకు పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి, రాష్ట్ర నూర్ భాషా దూదేకుల కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు, సింగిల్ విండో అధ్యక్షులు దశరథ నాయుడు, సి ఓ సుకుర్ భాష, ఐ టీడీపీ మండల అధ్యక్షులు హరి ప్రసాద్, మాధవరం గ్రామ ప్రధాన కార్యదర్శి మురళి, తదితరులు పాల్గొన్నారు

కోటిరెడ్డి సర్కిల్ ఘటనపై ఎస్పీ సీరియస్..

- హిజ్రాలతో పాటు మరో ఏడుగురిపై కేసులు నమోదు
- ట్రాన్స్‌జెండర్లకు వన్‌టౌన్ పోలీసుల కౌన్సిలింగ్
- వసూళ్లు, ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు

కడప జూలై 1 ప్రజా సీమ):

కడప నగరంలోని కోటిరెడ్డి సర్కిల్ సమీపంలో రెండు రోజుల క్రితం కొంతమంది వ్యక్తులపై హిజ్రాలు విచక్షణారహితంగా దాడి చేసిన ఘటనను జిల్లా పోలీసు యంత్రాంగం తీవ్రంగా పరిగణించింది. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. ఘటనపై సమగ్ర విచారణ చేపట్టిన వన్‌టౌన్ సి.ఐ తిమ్మారెడ్డి, ఎస్ఐ ప్రదీప్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఏడుగురు హిజ్రాలతో పాటు మరో ఏడుగురిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.ఈ నేపథ్యంలో బుధవారం కడప వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో సి.ఐ తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో ట్రాన్స్‌జెండర్లకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ట్రాన్స్‌జెండర్లను ఇబ్బంది పెట్టడం పోలీసుల ఉద్దేశం కాదని, వారికి ఎలాంటి సమస్యలు ఎదురైనా పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అదే సమయంలో వివాహాలు, శుభకార్యాలు, వ్యాపార సముదాయాలు, ప్రధాన కూడళ్లు, ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారులు తదితర ప్రాంతాల్లో ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం, బలవంతపు వసూళ్లకు పాల్పడడం, చట్టాన్ని చేతిలోకి తీసుకోవడం లేదా ఇతరులపై దాడులకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా కడప శివారు ప్రాంతాల్లో రహదారులపై ప్రజలకు అసౌకర్యం కలిగించవద్దని సూచిస్తూ, కౌన్సిలింగ్ అనంతరం కూడా పద్ధతి మార్చుకోకపోతే పబ్లిక్ న్యూసెన్స్ కేసులతో పాటు ఇతర చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, ట్రాన్స్‌జెండర్లు పాల్గొన్నారు.

ప్రజాసీమ

మాధవరంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

రాష్ట్ర స్టేట్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు

సిద్ధవటం (ప్రజా సీమ)

సిద్ధవటం మండలం రాజంపేట నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో మాధవరం గ్రామపంచాయతీ పలు గ్రామాలు గ్రామాలలో బుధవారం ఉదయం తెల్లవారకముందే పేదలకు ఎన్టీఆర్ వితంతు వికలాంగులు పింఛన్ భరోసా కార్యక్రమంలో పాల్గొన్నరాష్ట్ర నూర్ భాషా దూదేకుల కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టరు డాక్టర్ నాగూరు వీరభద్రుడు పాల్గొనడం జరిగిందిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు దేశంలో ఎక్కడ లేని విధంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే వికలాంగులకు 6000, డయాలసిస్ పేషెంట్లకు 10000, వితంతువులకు 4000 పంచడం గర్వించదగ్గ విషయమని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి వైపు దూసుకెళుతుందని రాష్ట్ర రాజధాని అమరావతి ఎంతో డెవలప్మెంట్ జరుగుతుందని వారన్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోసం అహర్నిశలు పెట్టుబడుల కోసం చంద్రబాబు నాయుడు గారు , నారా లోకేష్ గారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం డెవలప్ కావాలని అహర్నిశలు కష్టపడుతున్నారని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

ప్రతి ఓటును కాపాడడమే లక్ష్యం

సర్ కార్యక్రమంలో పాల్గొన్న తల్లెం భరత్ కుమార్ రెడ్డి

ఓబులవారిపల్లి, (ప్రజా సీమ)

వైయస్సార్సీపీకి చెందిన ప్రతి ఓటును కాపాడుకుంటూ, సర్ కార్యక్రమంపై అవగాహన లేని ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరి ఓటు విలువను తెలియజేస్తూ సర్ కార్యక్రమంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడడమే తమ లక్ష్యం అని వైఎస్ఆర్సిపి నాయకులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి తెలియజేశారు. బుధవారం తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ ఓబులవారిపల్లి మండలం మంగంపేట గ్రామ పంచాయతీలో కాపు పల్లి, హరిజన వాడ, అరుంధతివాడ ల నందు మరియు కొత్త మంగంపేట 10, 11కు సంబంధించి బూత్ నంబర్ల 156 157 ఏనిమరేషన్ ఫార్మ్ ఫీల్ చేసినవి మరి ఎనిమిరేషన్ ఫార్మ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తల్లెం భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మంగంపేటలో డేంజర్ జోన్ కింద తరలించిన గ్రామాలు దాదాపు 4 గ్రామాలు ఉన్నవనీ, ఈ మంగంపేట లో 2002 అడ్రస్ మంగపేట వి 2002 తర్వాత కొత్త అడ్రస్ లు వచ్చి ఉన్నవనీ, బి ఎల్ ఓ తో సమన్వయ పరచుకొని ప్రస్తుతం ఉన్న అడ్రస్సులు తెలియపరుస్తూ బిఎల్ఎ లతో కలిసి రాయలసీమ బూత్ కమిటీ అధ్యక్షులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి బిఎల్ఎలు ఓబులేసు, శివ శంకర్ రెడ్డి మరియు నవీన్ కుమార్ మొగిలి ఇద్దరితో కలిసి సరి కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. ఎనిమిరేషన్ పత్రాల అక్కడే నింపి ఎనీమినేషన్ పత్రాలను పంపిణీ చేయడం జరిగిందని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న తమకు సమాచారం అందించాలని, అధికారులు కూడా అవగాహన లేని వారికి స్పష్టంగా తెలియజేసి ప్రతి ఓటరుకు న్యాయం చేయాలని ఆయన కోరారు.



ఈనెల 4వ తేదీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

- అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం వెల్లడి

మదనపల్లె (ప్రజా సీమ) :

సహకార వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు జూనియర్ కాలేజీ విద్యార్థులకు జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఏపీసీ నున్నా అనురాధ,జిల్లా విద్య సహకార పర్యవేక్షణ అధికారి ఈ అబ్దుల్ నాదిర్షా వలిలతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ సహకార సంఘాల కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు,జూనియర్ కాలేజీల విద్యార్థులకు జులై 4వ తేదీ అనగా శనివారం మదనపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉదయం 10.30 గంటలకు,జూనియర్ కాలేజీ విద్యార్థులకు మధ్యాహ్నం 2 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయన్నారు.గ్రామీణ పేదరిక నిర్మూలనలో సహకార సంఘాల పాత్ర అనే అంశంపై ఈ వ్యాసరచన పోటీలు జరుగుతాయన్నారు.తెలుగు లేదా ఇంగ్లీష్ భాషలో రాతపరీక్ష ఉంటుందని,పదాల పరిమితి గరిష్టంగా 1000గా నిర్ణయించడం జరిగిందన్నారు.జిల్లా స్థాయిలో ప్రతివిభాగం నుండి ముగ్గురు విజేతలను ఎంపిక చేసి విజేతలకు ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లాస్థాయిలో సర్టిఫికెట్లు,బహుమతులు అందజేసి సన్మానించడం జరుగుతుందన్నారు .కావున అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,కాలేజీల ప్రిన్సిపాల్స్ తమ విద్యార్థులను ఈ పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహించి,విజయవంతం చేయాలని కోరారు.

ప్రార్థించే పెదవుల కన్నా పని చేసే చేతులు మిన్న..

లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తరిగోపుల లక్ష్మీనారాయణ..

రాజంపేట (ప్రజాసీమ)

డాక్టర్స్ డే.సందర్భంగా స్థానిక లయన్స్ క్లబ్ ఆఫీసు లో సమాజానికి చక్కటి సేవ చేస్తున్న రాజంపేట లోని ప్రముఖ దంత వైద్యుడు డాక్టర్ దగ్గుపాటి నవీన్ కుమార్ కు మరియు పట్టణం లో ప్రసిద్ధి చెందిన చిన్న పిల్లల వైద్యులు జి.వి.సుబ్బారెడ్డి లను ఘనంగా సన్మానించారు..సెక్రటరీ లక్ష్మీపురం వెంకటసుబ్బయ్య, కోశాధికారి రాజశేఖర్ నాయక్ సహకారంతో ఈ కార్యక్రమం చక్కగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీశైలం దేవస్థానం చైర్మన్ మరియు లయన్స్ క్లబ్ మెంబర్ అయినటువంటి పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ తమ క్లబ్ ద్వారా గతం లో అనేక ఉచిత వైద్య సేవలు నిర్వహించామని ప్రత్యేకంగా అవయవ లోపం ఉన్న దివ్యాంగులకు లక్షలు ఖర్చు పెట్టీ వారికి కావలసిన పరికరాలు అందించామని అన్నారు.. ఈ సందర్భంగా లయన్ రామచంద్ర రాజు,లయన్ నాసరుద్దీన్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మరియు లయన్స్. క్లబ్ మెంబర్ అయిన సింగం శెట్టి కృష్ణ కుమార్, లయన్ రామ కృష్ణ ,లయన్ పెనిగలపాటి చంద్ర,లయన్ అబ్దుల్లా,లయన్ వెంకట సుబ్బయ్య నాయుడు,లయన్ సంగరాజు నరసింహ రాజు .లయన్ పిడికిటి సంతోష్ మొదలగు వారు మాట్లాడుతూ తమ క్లబ్ తాడిత,పీడిత,బడుగు,బలహీన వర్గాలకు,ఆపన్నులకు ఇతోధిక సహాయ సహకారాలు అందిస్తున్న దని అన్నారు.సన్మాన గ్రహీతలు అయిన డాక్టర్లు దగ్గుపాటి నవీన్ కుమార్ మరియు డాక్టర్ సి జి.వి.సుబ్బారెడ్డి లు మాట్లాడుతూ తమకు ఇంత పెద్ద ఎత్తున లయన్స్ క్లబ్ సన్మానం చేసినందున సమాజం పట్ల తమకు మరింత బాధ్యత పెరిగిందని భవిష్యత్తులో తాము మరిన్ని సేవలు ప్రజలకు అందిస్తామని అంటూ తమకు సన్మానం చేసిన రాజంపేట లయన్స్ క్లబ్ తాము ఋణ పడి దాని ద్వారా సేవలు అవసరమైన ప్రజలకు అందిస్తామని అన్నారు.

జ్యోతి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

టిడిపి రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి

సిద్ధవటం ప్రజా సీమ

సిద్ధవటం మండలం జ్యోతి గ్రామంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి పేదల సేవలో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ బుధవారం ఉదయం తెల్లవారకముందే పేదలకు ఎన్టీఆర్ వితంతు వికలాంగులు పింఛన్ భరోసా పింఛన్లు అందజేయడం జరిగిందని తెలిపారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు గారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి వైపు దూసుకెళుతుందని రాష్ట్ర రాజధాని అమరావతి ఎంతో డెవలప్మెంట్ జరుగుతుందని వారన్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోసం అహర్నిశలు పెట్టుబడుల కోసం చంద్రబాబు నాయుడు గారు , నారా లోకేష్ గారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం డెవలప్ కావాలని అహర్నిశలు కష్టపడుతున్నారని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

పేదలకు భరోసా, కూటమి ప్రభుత్వం

శ్రీ నిత్య పూజ స్వామి చైర్మన్ రాజేంద్రప్రసాద్ యాదవ్

సిద్ధవటం (ప్రజా సీమ)

నిరుపేదల పట్ల రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృతంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పిన వాగ్దానాలు ప్రతి ఒక్కటి అమలై అవ్వ తాతలకు ప్రతి నెల ప్రభుత్వ ఉద్యోగుల జీతాలతో పాటుగా పెన్షన్ అందించి ప్రతి అవ్వ తాత ముఖాలలో చిరునవ్వు అందిస్తున్నారని శ్రీ నిత్య పూజ స్వామి చైర్మన్ జంగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన బుధవారం ఉదయం వంతటి పల్లె గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమ్మర్తి జగన్ మోహన్ రాజు ఆదేశాలతో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించామన్నారు శ్రీ శక్తి పథకం ద్వారా ఏపీ రాష్ట్రంలో ఎక్కడికైనా ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణం అమలు చేసి నిరుపేద కుటుంబాలకు అండగా నిలబడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను ప్రజలు ఎప్పటికీ మరువలేరని రాబోయే స్థానిక ఎలక్షన్లో కూటమి అన్ని స్థానంలో గెలుస్తుంది అన్నారు ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు

తెలుగుదేశం పార్టీలో నిత్యకృషీవలుడు పఠాన్ ఖాదర్ ఖాన్

- కరోనా సమయంలో ఆయన అందించిన సేవలు అమోఘం

- టిడిపి సీనియర్ నాయకులు ఆర్.జె.వెంకటేష్ ప్రశంసలు

మదనపల్లె (ప్రజా సీమ) :

తెలుగుదేశం పార్టీలో పఠాన్ ఖాదర్ ఖాన్ సమర్థవంతమైన నేతని టిడిపి సీనియర్ నాయకులు ఆర్.జె.వెంకటేష్,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.ఎం ఫర్వీన్ తాజ్ పేర్కొన్నారు.బుధవారం పట్టణంలోని నిమ్మనపల్లి కూడలి పార్టీ కార్యాలయంలో పఠాన్ ఖాదర్ ఖాన్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి.ఈ సందర్భంగా ఆర్.జె వెంకటేష్,ఫర్వీన్ తాజ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో సామాన్య కార్యకర్త స్థాయి నుండి పఠాన్ ఖాదర్ ఖాన్ అంచలంచెలుగా ఎదిగారని ప్రశంసించారు.పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తించి అధిష్టానం రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్,రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి పదవులు అప్పగించిందన్నారు.రాజకీయాల్లోనే కాకుండా సమాజ సేవలో ఆయన తనదైన పాత్ర పోషిస్తున్నారన్నారు.ముఖ్యంగా కరోనా కష్టకాలంలో నిరుపేదలకు కూరగాయలు,నిత్యవసరాలు అందజేయడమే కాకుండా నిర్విరామంగా అన్నవితరణ కార్యక్రమం చేపట్టారన్నారు.సేదా ఫౌండేషన్ ద్వారా కరోనా సమయంలో అనేక మృతదేహాలకు సాంప్రదాయ బద్ధంగా అంత్యక్రియలు నిర్వహించి శభాస్ అనిపించుకున్నారన్నారు.ఇకపోతే పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ బాబులు వద్ద ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.పార్టీ అభివృద్ధి,కార్యకర్తల శ్రేయస్సు కోసం అహర్నిశలు పరితపించే పఠాన్ ఖాదర్ ఖాన్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.అనంతరం ఆర్టీసి 1,2 డిపో ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆప్ శీనా) మాట్లాడుతూ పఠాన్ ఖాదర్ ఖాన్ సమాజ సేవకు నిలువెత్తు ప్రతిరూపమని తన పుట్టినరోజుని పురస్కరించుకొని వెలుగు సంస్థలో అన్నదానం,పారిశుద్ధ్య కార్మికులు దుస్తులు పంపిణీ,ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్యా సామాగ్రిని పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారని కొనియాడారు.భగవంతుడి ఆశీస్సులతో భవిష్యత్తులో ఆయన ఉన్నత స్థితి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.అనంతరం పఠాన్ ఖాదర్ ఖాన్ మాట్లాడుతూ తనపై అభిమానంతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు,కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని,భవిష్యత్తులోనూ అందరి ఆధారాభిమానాలి ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నానన్నారు.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి శాలువా,పూలమాలతో పఠాన్ ఖాదర్ ఖాన్ ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాదెళ్ల రమేష్,అయూబ్ బాషా,పార్లమెంట్ అధికార ప్రతినిధి విజయమ్మ,టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి గండికోట గణేష్ బాబు,విద్యా సాగర్,రామచంద్ర నాయుడు,అది నారాయణ,పట్టా చంద్రమోహన్ రెడ్డి,ప్రభాకర్,సైషా వలి తదితరులు పాల్గొన్నారు.



ప్రజాసీమ

ఎస్ఐఆర్ పక్రియను గడువులోగా పూర్తి చెయ్యాలి

తహసిల్దార్ విజయ్ కుమార్

సిద్ధవటం (ప్రజా సీమ)

ఎస్ఐఆర్ పక్రియను గడువులోగా పూర్తిచేయాలని బిఎల్ఓ లను మండల తహసిల్దార్ విజయ్ కుమార్ ఆదేశించారు మండలంలోని గొల్లపల్లి, మంగళవాండ్లపల్లె , మాచుపల్లి గ్రామాలలో బుధవారం ఎస్ఐఆర్ పక్రియను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన తాసిల్దార్ విజయకుమార్ మాట్లాడుతూ బిఎల్ఓలు ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ పత్రాలను ఓటర్లకు అందజేసి 14వ తేదీ లోపల వాటిని అప్లోడ్ చేయాలన్నారు స్థానికంగా ఉన్న ఓటర్లను గమనించి వారి బంధువులు గల్ఫ్ దేశాలకు వెళ్లి ఉంటే వివరాలు సేకరించాలని కొన్ని గ్రామాలలో ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారం ఇవ్వడంలో వెనుకబడ్డారని వారి పనితీరు మెరుగుపరుచుకోవాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో బిఎల్ఓలు పాల్గొన్నారు

అక్రమ ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవు

జిల్లా కలెక్టర్ ఆదేశాలు తప్పనిసరి

సిద్ధవటం ఎస్సై హారిక

సిద్ధవటం (ప్రజా సీమ)

అక్టోబర్ నెల వరకు పెన్నా నదిలో నుండి ఇసుక తరలించవద్దని కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ఆదేశాలు తప్పనిసరిగా పాటించాలని ఎస్ఐ హారిక తెలిపారు మండల కేంద్రమైన సిద్ధవటం పోలీస్ స్టేషన్లో ఆమె బుధవారం మాట్లాడుతూ సిద్ధవటం మండల పరిధిలోని పెన్నా పరివాహ ప్రాంతాలైన జ్యోతి, ఆకుల వీధి, గాండ్లపాలెం, వంతాటిపల్లి, ఎస్ రాజంపేట, లింగంపల్లి, మాచుపల్లి, క డ పాయపల్లి మూలపల్లి, సిద్ధవటం బ్రిడ్జి జంగాలపల్లె, వెలుగు పల్లి తదితర పెన్నా పరివాహ ప్రాంతాలలో ఇసుక రవాణా పాల్పడితే కఠినమైన చర్యలు తప్పవని తెలిపారు అక్టోబర్ నెల వరకు జిల్లా కలెక్టర్ చెరుకూరు శ్రీధర్ ఇసుక తవ్వకాలు అనుమతులు నిషేధించా రని అక్రమార్కులు ఇసుక రవాణా పాల్పడితే చర్యలు తీసుకుంటామని ఎస్సై హారిక హెచ్చరించారు అనుమతులు ఇచ్చిన ఇసుక డంపింగ్ ప్రదేశాల్లో మాత్రమే ఇసుక రవాణా చేసుకోవచ్చని అనుమతులు లేకుండా, పెన్నా నదిలో యంత్రాలతో ఇసుక రవాణా చేస్తే అటువంటి వాటిని సీజ్ చేస్తామని పేర్కొన్నారు రాత్రి వేళలో పెన్నా పరివాహ ప్రాంతాలపై పోలీసుల బృందాలు ఏర్పాటు చేశామని రాత్రి వేళలో తనిఖీలు చేపడతామని పేర్కొన్నారు

డాక్టర్స్ డే సందర్భంగా జీజీహెచ్‌లో మెగా రక్తదాన శిబిరం

-- 85 యూనిట్ల రక్తం సేకరణ

కడప జూలై 1 (ప్రజా సీమ):

జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ వైద్యుల సంఘం ఆంధ్రప్రదేశ్ (GDAAP), ఆంధ్రప్రదేశ్ జూనియర్ డాక్టర్ల సంఘం (APJUDA) సంయుక్త ఆధ్వర్యంలో కడప ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. రిమ్స్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. జమున ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించగా, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. పెంచలయ్య అధ్యక్షత వహించారు. GDAAP కడప యూనిట్ అధ్యక్షులు డా. సునీల్ కుమార్ రెడ్డి, కార్యదర్శి డా. నాగరాజు, సీఎస్ఆర్ఎంఓలు డా. వై. శ్రీనివాసులు, డా. రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు. “వైద్యం చేసే చేతులకు వందనం – – రక్తదానం చేయండి, ప్రాణాలు కాపాడండి” అనే అంశంతో నిర్వహించిన ఈ శిబిరంలో వైద్యులు, పీజీ విద్యార్థులు, హౌస్ సర్జన్లు, నర్సింగ్ సిబ్బంది, వైద్య విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అత్యవసర వైద్యం, ట్రామా, తలసీమియా, ప్రసూతి కేసుల అవసరాల కోసం జీజీహెచ్ బ్లడ్ బ్యాంకుకు 85 యూనిట్ల రక్తం సేకరించారు.ఈ సందర్భంగా డా. జమున మాట్లాడుతూ డాక్టర్స్ డే అనేది వృత్తిని మాత్రమే కాకుండా సమాజం పట్ల వైద్యుల నిబద్ధతను చాటిచెప్పే రోజు అని, రక్తదానం అత్యున్నత సేవ అని పేర్కొన్నారు. డా. పెంచలయ్య మాట్లాడుతూ జీజీహెచ్‌లో రోజువారీ అత్యవసర అవసరాలకు ఈ రక్తం ఎంతో ఉపయోగపడుతుందని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయని అన్నారు. GDAAP అధ్యక్షుడు డా. సునీల్ కుమార్ రెడ్డి, కార్యదర్శి డా. నాగరాజు మాట్లాడుతూ ప్రజలకు స్ఫూర్తిగా నిలవాలనే ఉద్దేశంతో వైద్యులే స్వచ్ఛందంగా రక్తదానం చేశారని, భవిష్యత్తులోనూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. అనంతరం నిత్య రక్తదాతలను ఘనంగా సన్మానించి, స్వచ్ఛంద రక్తదానాన్ని మరింతగా ప్రోత్సహించేందుకు ప్రతిజ్ఞ చేయడంతో కార్యక్రమం ముగిసింది.

అంతర్‌రాష్ట్ర ఎర్రచందనం స్మగ్లర్‌పై పీడీ చట్టం ప్రయోగం

కడప జూలై 1 (ప్రజా సీమ):

అంతర్‌రాష్ట్ర స్థాయిలో ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడుతున్న షేక్ షఫీ (25), ఖాదర్‌పల్లి గ్రామం, చాపాడు మండలానికి చెందిన వ్యక్తిపై పీడీ (Preventive Detention) చట్టం కింద నిర్బంధ ఉత్తర్వులు జారీ చేసినట్లు కడప జిల్లా పోలీసులు తెలిపారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ (అడ్మిన్) కె. ప్రకాష్ బాబు పర్యవేక్షణలో, ఆర్ఎస్ఏఎస్‌టీఎఫ్ ఇన్‌స్పెక్టర్ సి. శంకర్ రెడ్డి, మైదుకూరు రూరల్ సీఐ జె. శివశంకర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపగా, వాటిని పరిశీలించిన అనంతరం పీడీ చట్టం కింద నిర్బంధ ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం సంబంధిత ఉత్తర్వులను అమలు కోసం సెంట్రల్ జైలు అధికారులకు అందజేశారు.పోలీసుల వివరాల ప్రకారం షేక్ షఫీపై మొత్తం ఐదు కేసులు నమోదయ్యాయి. వీటిలో నాలుగు ఎర్రచందనం అక్రమ రవాణా కేసులు, ఒక పోక్సో కేసు ఉన్నాయి. గతంలో జైలుకు వెళ్లి వచ్చినప్పటికీ తన నేరపూరిత కార్యకలాపాలను కొనసాగిస్తూ మరో రెండు కేసుల్లో కూడా నిందితుడిగా నమోదయ్యాడు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన అంతర్‌రాష్ట్ర ఎర్రచందనం స్మగ్లర్లతో సంబంధాలు ఏర్పరచుకుని, తమిళనాడు నుంచి కూలీలను తీసుకువచ్చి బద్వేల్, అట్లూరు, వీరబల్లి, గువ్వలచెరువు ఘాట్, సుండుపల్లి అటవీ ప్రాంతాల్లో ఎర్రచందనం చెట్లను నరికించి అక్రమంగా కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు తరలించి విక్రయిస్తూ భారీగా అక్రమ ఆదాయం పొందుతున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఎర్రచందనం అక్రమ రవాణా లేదా దానికి సహకరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే పీడీ చట్టంతో పాటు జిల్లా బహిష్కరణ కూడా అమలు చేస్తామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఈ కేసులో నిందితుడిపై పీడీ చట్టం అమలుకు కృషి చేసిన పోలీసు అధికారులను ఎస్పీ అభినందించారు.

రాజకీయ,సామాజిక రంగాలలో పఠాన్ ఖాదర్ ఖాన్ సేవలు స్ఫూర్తిదాయకం

- వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి ప్రశంసలు

మదనపల్లె (ప్రజా సీమ) :

అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థలో బుధవారం మదనపల్లి పట్టణంలోని ప్రముఖ తాజ్ హోటల్ యజమాని,తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి,ఏపీ ఉర్దూ అకాడమి వైస్ చైర్మన్ పఠాన్ ఖాదర్ ఖాన్ జన్మదిన వేడుకలు వెలుగు సంస్థలో ఘనంగా జరిగాయి.ముందుగా సంస్థలోని దివ్యాంగులు,వృద్ధులను ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు తెలుసుకున్నారు.ఈ వేడుకలకు విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి,ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో అప్ శీనా),టిడిపి బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్,ఎస్సీ సెల్ నాయకులు పోతబోలు సుధాకర్,తెలుగు యువత నాయకులు బావాజాన్,అయూబ్ బాషా,పోతబోలు వెంకటేష్,ఆలం వలి,సిబిఎన్ శేఖర్ నాయుడు తదితరులు హాజరయ్యారు.ముందుగా పఠాన్ ఖాదర్ ఖాన్ వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి,దివ్యాంగుల మరియు వృద్ధుల మధ్య కేక్ కట్ చేయగా అందరు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పఠాన్ ఖాదర్ ఖాన్ మాట్లాడుతూ నా పుట్టిన రోజు వేడుకను వెలుగు సంస్థలో జరుపుకోవడం నాకెంతో సంతోషంగా ఉందని చెప్పారు.దివ్యాంగులు,వృద్ధులకు ఎంతో అండగా ఉన్న వెలుగు సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి సేవలు వెలకట్టలేని కొనియాడారు.అనంతరం వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ పఠాన్ ఖాదర్ ఖాన్ ఎంతో సేవాదృక్పదంతో మత తారతమ్యం లేకుండా ప్రతి సంవత్సరం వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక విగ్రహాలను అందజేస్తున్నారని,కరోనా సమయంలో విశేషమైన సేవలు అందించారని ఇంతటి గొప్ప మానవత్వం ఉన్న పఠాన్ ఖాదర్ ఖాన్ మరిన్ని మంచి పదవులను అధిరోహించాలని కోరుకుంటున్నామని తెలియజేశారు.తనపుట్టిన రోజును వెలుగు సంస్థలో జరుపుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం ఉదయ్ మోహన్ రెడ్డి మరియు సిబ్బంది పఠాన్ ఖాదర్ ఖాన్,అతిథులను శాలువాతో సత్కరించి మెమెంటోలను అందజేశారు.ఈ కార్యక్రమంలో వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి,ప్రిన్సిపల్ లీనా కుమారి,వార్డెన్ స్వీటీ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

మదనపల్లెలో ఈనెల 26న రజకుల ఐక్యత రౌండ్ టేబుల్ సమావేశం

- రజక సంఘాల సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ చైర్మన్ యం.నాగయ్య వెల్లడి

- రజకులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపు

మదనపల్లె (ప్రజా సీమ) :

అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లెలో ఈ నెల 26వ తేదీన రజక ఐక్యత రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుందని రజక సంఘాల సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ చైర్మన్ ముసలికుంట నాగయ్య ప్రకటించారు.బుధవారం నాగయ్య అధ్యక్షతన రజక సంఘాల సమాఖ్య రాయలసీమ జిల్లాలు జోన్ ఇంచార్జి ముదిమడుగు రామ్మూర్తి,పట్టణ అధ్యక్షులు నాగరాజు ఆధ్వర్యంలో ముగ్గురాళ్ల వంక దోబీ ఘాట్ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రజక సంఘాల సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు,చైర్మన్ పి.షణ్ముగం హాజరయ్యారు.ఈ సందర్భంగా షణ్ముగం మాట్లాడుతూ మదనపల్లెలో అన్ని సంఘాల ముఖ్య నాయకులతో సమావేశమై అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న రౌండ్ టేబుల్ సమావేశం 26 మదనపల్లెలో నిర్వహించే కార్యక్రమాలపైన చర్చించడం జరిగిందన్నారు.రాష్ట్రంలో రజకులను ఎస్సీ జాబితాలో చేర్పించే ఏకైక ధ్యేయంతో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న రౌండ్ టేబుల్ సమావేశాలకు రజకులు నుండి అనూహ్యమైన స్పందన వస్తోందని గుర్తుచేశారు.దీనిపై ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.మదనపల్లెలో రౌండ్ టేబుల్ కార్యక్రమం ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన స్థానిక రజక ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.ముసలికుంట నాగయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్నిజిల్లాల నుండి వస్తున్న మంచి స్పందనతో అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లెలోను ఈ కార్యక్రమాన్ని తలపెట్టడం జరిగిందని తెలిపారు.ఈ సమావేశాన్ని ప్రతి ఒక్కరూ సమన్వయం చేసుకొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ముదిమడుగు రామ్మూర్తి మాట్లాడుతూ సమావేశానికి హాజరయ్యే వారికి తగిన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు.ఇందుకు కావలసిన అన్ని ఏర్పాట్లు కోసం స్థానిక రజక సంఘాల ముఖ్య నేతలతో కార్యనిర్వాహక కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యనిర్వాహక కమిటీ సభాధ్యక్షులుగా నాగయ్య,పర్యవేక్షకులుగా రాయలసీమ జిల్లాల ఇంచార్జ్ రామ్మూర్తి,మదనపల్లె పట్టణ రజక సంఘం అధ్యక్షులు నాగరాజు,వెంకట లక్ష్మి,కలిచర్ల రామ్మూర్తి,రవి,వెంకటరమణ,శ్రీనివాసులు,రెడ్డప్ప,సిటిఎం శివ,యువకులకు బాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పుంగనూరు రజక సంఘం అధ్యక్షులు రమేష్,వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆర్య వైశ్య సభ లీగల్ సెల్ చైర్మన్ గా సి వి సురేష్

ప్రొద్దుటూరు (ప్రజా సీమ) :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహా ఆర్యవైశ్య సభ లీగల్ సెల్ కమిటీ చైర్మన్ గా ప్రొద్దుటూరు కు చెందిన ప్రముఖ న్యాయవాది, మాజీ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్, ఆర్యవైశ్య సభ కమిటీ నెంబర్ అయిన సి.వి సురేష్ రాష్ట్ర ఆర్యవైశ్య సభ లీగల్ సెల్ చైర్మన్ గా ఎంపికయ్యారు ఈ సందర్భంగా సివి సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర మహా ఆర్యవైశ్య సభ తన మీద పెట్టిన ఈ బాధ్యతను తన వంతు కర్తవ్యంగా నిర్వహిస్తానని ఆయన తెలిపారు. ఆర్యవైశ్యుల సంక్షేమానికి సమస్యల పరిష్కారానికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఆర్యవైశ్య మహా సభ అధ్యక్షులు ఇల్లూరు లక్ష్మయ్య, మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ కు ధన్యవాదాలు తెలిపారు, ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్యవైశ్య సభ్యులు ప్రముఖులు సివి సురేష్ ను అభినందించారు.

ముక్కర సాకేత్ కు ఏపీఈఏపీసెట్లో 6 వ ర్యాంకు

సిద్ధవటం (ప్రజా సీమ)

సిద్ధవటం మండలం వంతాటిపల్లి గ్రామానికి చెందిన ముక్కర సాకేత్ తన అద్భుతమైన ప్రతిభ, కఠోర శ్రమ, పట్టుదలతో ఏపీ ఈ ఏపీ సెట్లో 6వ ర్యాంక్ సాధించినందుకు చాలా సంతోషంగా ఉంది. అంతేకాకుండా ఇటీవల విడుదలైన జేఈఈ అడ్వాన్స్డ్ నందు 28వ ర్యాంకు సాధించి ప్రతిష్టాత్మకమైన ఐఐటీ బాంబేలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ సి ఎస్ సి సీటు సాధించడం మా కుటుంబానికి ఎంతో గర్వకారణంగా నిలిచారు. చిన్నప్పటి నుంచే కంప్యూటర్ సైన్స్ రంగంపై ఆసక్తి కలిగి, భవిష్యత్తులో సి ఎస్సి నిపుణుడిగా ఎదగాలనే ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగుతున్నాడు.సాకేత్ తండ్రి డాక్టర్ ముక్కర వెంకట సుబ్బారెడ్డి, ఎస్ఆర్ఐటి ప్రొద్దుటూరు ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్లో ప్రొఫెసర్ గా పని చేస్తున్నారు. తల్లి ముక్కర నిర్మలాదేవి శ్రీ భారతి హై స్కూల్, సిద్ధవటం కరస్పాండెంట్ గా ఉన్నారు. ఈ విజయం అందించిన ఉపాధ్యాయులు, ప్రోత్సహించిన తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు. భవిష్యత్తులో సాంకేతిక రంగంలో మరిన్ని విజయాలు సాధించి దేశానికి సేవ చేస్తానని తెలిపారు

ప్రజాసీమ

ప్రతినెల సొంత నిధులతో పెన్షన్లు అందజేస్తున్న వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి.

రైల్వే కోడూరు (ప్రజాసీమ)

కోడూరు పట్టణ పరిధిలోని సత్రం కాపుపల్లి సుబ్బారెడ్డి,కోడురూ అరుంధతివాడ , కోడూరు టౌన్ న్యూ కృష్ణనగర్ , అయ్యవారిపల్లి అరుంధతి వాడ , ఓబనపల్లి హరిజనవాడ ఉప్పరపల్లి హరిజనవాడ , రాఘవరాజపురం కాపుపల్లి, సెట్టిగుంట హలీమా, రాఘవరాజాపురం హరిజనవాడ ఇలా నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో సొంత నిధులతో పెన్షన్లు అందజేస్తున్న వైసీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ మెంబర్ వైయస్ అన్వర్ భాష, సీనియర్ నాయకులు ఓబుల్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి, సర్పంచులు దార్ల చంద్రశేఖర్ చెంగల్ రెడ్డి,ఆర్వి రమణ, గోపి, ఆనంద్ యాదవ్, సుబ్రమణ్యం రాజు, సీనియర్ నాయకులు.కృష్ణ రెడ్డి,అనంతరాజుపేట షఫీ,అనంతరాజుపేట మణి, బత్తల సుబ్రహ్మణ్యం ,కె ప్రసాద్,మైనార్టీ నాయకులు అబ్దుల్ సలామ్,రమణ రెడ్డి, బత్తల సుబ్రమణ్యం,కంభం శ్రీనివాసులు రెడ్డి,కుంచం హరి, శివ రెడ్డి,సంటి నాగరాజు, లక్ష్మీపతి మరియు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వి.బి.జి రాంజీ గ్రామీణ పథకం ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం..

అధికారులకు, నాయకులకు కీలక సూచనలు చేసిన ముక్కా రూపానంద రెడ్డి , ఎమ్మెల్యే అరవ శ్రీధర్

రైల్వే కోడూరు (ప్రజా సీమ)

రైల్వే కోడూరు నియోజకవర్గంలో రేపు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్ర మంత్రులు పాల్గొననున్న వి.బి.జి రాంజీ గ్రామీణ పథకం ప్రారంభోత్సవ సభ విజయవంతంగా నిర్వహించేందుకు రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇన్‌చార్జ్ కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి , రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ సభా ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎస్పీ ల తో కలిసి, స్వయంగా పరిశీలించారు.సభా వేదిక, ప్రజలకు కూర్చునే ఏర్పాట్లు, పార్కింగ్, తాగునీరు, విద్యుత్, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, అతిథుల స్వాగతం, ఇతర మౌలిక సదుపాయాలపై అధికారులు, నిర్వాహకులతో కలిసి క్షుణ్ణంగా సమీక్షిం చారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రతి అంశాన్ని సమన్వయంతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, నాయకులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటనను, వి.బి.జి రాంజీ గ్రామీణ పథకం ప్రారంభోత్సవ సభను విజయ వంతం చేయడం ప్రతి ఎన్డీఏ కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. నియోజ కవర్గంలోని అన్ని మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సభ విజయవంతానికి ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను సమర్థవం తంగా నిర్వహించాలని కోరారు.ఈ పరిశీలన కార్యక్రమంలో జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులు,కూటమి నాయకులు, పాల్గొన్నారు.

నియోజకవర్గంలో ప్రతినెల రూ.20 కోట్ల పెన్షన్లు పంపిణీ

- తల్లికి వందనం పథకం కింద రూ.50 కోట్లు త్వరలోనే అందజేస్తాం

- ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా స్పష్టం

మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లె నియోజకవర్గంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా చేతుల మీదగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ సాగింది. బుధవారం నియోజకవర్గంలో పలుచోట్ల లబ్ధి దారులు ఇంటి వద్దకే స్థానిక కూటమి నాయకులతో కలిసి వెళ్లి లబ్ధిదారులకు ఉదయం నుండే పెన్షన్లు పంపిణీ చేశారు.సమయానికి అందిస్తున్న పెన్షన్లపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెల 1వ తేది సూర్యోదయం నుండే పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.పింఛన్లు ఇవ్వడంలో దేశంలోనే మొదటి స్థానంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉందని,ప్రజలు ముఖ్య మంత్రికి రుణపడి ఉండాలని పేర్కొన్నారు.ప్రతినెల మదనపల్లె నియోజకవర్గంలో 20 కోట్ల రూపాయలు పెన్షన్లు రూపంలో లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు.దేశంలో మరెక్కడ లేనివిధంగా 4వేలు,6వేలు, 15వేల రూపాయ లు పెన్షన్లు పంపిణీ చేస్తున్నది కేవలం ఏపీలో మాత్రమేనని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్న,ప్రజలకు ఇచ్చిన మాట తప్పకుండా అమలు చేస్తున్న ఘనత చంద్రబాబు నాయుడు,కూటమి ప్రభు త్వానికి దక్కిందన్నారు.రానున్న పది రోజుల్లోనే తల్లికి వందనం పథకం క్రింద నగదును తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని,మదనపల్లె నియో జక వర్గంలోని తల్లులకు 50 కోట్ల రూపాయలు మేరా ప్రయోజనం జరుగు తుందని చెప్పారు.రాష్ట్రంలో ప్రతి బిడ్డ అక్షరాస్యులుగా ఉజ్వల భవిష్యత్తును చేరుకోవాలనే ఆశయంతో తల్లికి వందనం పేరుతో ఆర్థిక సహాయాన్ని అందిస్తోందని గుర్తుచేశారు.ప్రతిపక్ష పార్టీలు రాష్ట్ర ప్రభుత్వంపై మభ్యపెట్టే ప్రయత్నం గట్టిగా చేస్తాయని వాటిని విశ్వసించవద్దని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో గంగారపు రామూర్తి నాయుడు,బీదం గురునాథ్ యాదవ్, చెండ్రాయుడు,తలారి రాధ, ఎంపిడిఓ తాజ్ మస్రూర్,జెసిబి వేణు, నవీన్ కుమార్ చౌదరి, జి.వి.నాయుడు, నయాజ్,రైస్ మిల్ శశి స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐపిసిపి ఓబిసి/చేనేత జాతీయ కార్యదర్శిగా ఓర్సు వీరభాస్కర్

- నియామక పత్రం అందజేసిన జాతీయ అధ్యక్షులు శ్రీధర్

మదనపల్లె (ప్రజా సీమ) :

ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ చేనేత,ఓబిసి జాతీయ కార్యదర్శిగా అన్నమయ్య జిల్లా మదనపల్లి పట్టణానికి చెందిన ఓర్సు వీర భాస్కర్ నియమితులయ్యారు.ఈ మేరకు బుధవారం ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీధర్ నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ చేనేత,ఓబిసి జాతీయ కార్యదర్శి ఓర్సు వీర భాస్కర్ మాట్లాడుతూ చట్టసభల్లో ఓబీసీలకు శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏపీ స్థానిక సంస్థల్లో 35 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని చట్టసభల్లో ఓబీసీలకు రిజర్వేషన్ల శాతం పెంచేవిధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని,స్థానిక సంస్థల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.ఓబీసీ సెమినార్ ను నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మహిళలకు రిజర్వేషన్ కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం విధాన నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో చట్టసభల్లో కూడా ఓబీసీలకు రిజర్వేషన్ కల్పించాలని ఓబీసీ వర్గాల నుంచి దేశవ్యాప్తంగా ఒత్తిడి పెరుగుతుందని,ప్రధాని మోదీ సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరారు.ఏపీలో స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు కేంద్రం మీద ఒత్తిడి తీసుకుని రావాలని డిమాండ్ చేశారు.ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలోని వేర్వేరుగా చట్టసభల్లో రిజర్వేషన్లు తీర్మానం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించిన జాతీయ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని,తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని చేనేత/ఓబిసి విభాగం బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు.

పాత ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి

తాళ్లరేవు, జూలై 1 (ప్రజా సీమ విలేఖరి):

కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన వి బి జి రామ్ జి ఉపాధి హామీ స్కీమ్ ను రద్దుచేసి, పాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టేకుమూడి ఈశ్వరరావు డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిన వి బి జి రామ్ జి ఉపాధి హామీ స్కీం ను రద్దు చేయాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం దేశవ్యాప్త పిలుపులో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయము వద్ద ఉపాధి కూలీలతో కలిసి ఆయన బుధవారం ధర్నా చేశారు. ఈ ధర్నానుద్దేశించి ఈశ్వరరావు మాట్లాడారు. ఎన్నో పోరాటాలు ఫలితంగా యూపీఏ గవర్నమెంట్ హయాంలో వామపక్షాల ఒత్తిడి మేరకు అప్పటి యూపీఏ ప్రభుత్వం పేదలకు ఆర్థికంగా, గ్రామాల అభివృద్ధికి, రైతాంగానికి మేలు చేస్తూ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో పార్లమెంటులో చర్చించకుండా నిరంకుశత్వం గా ఆ చట్టాన్ని రద్దు చేసి, కొత్త ఉపాధి హామీ పథకాన్ని తెచ్చిందని దీనిలో ఫేస్ యాప్ తప్పనిసరి చేసిందన్నారు. వి బి జి రాంజీ స్కీంలో రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు కేటాయించాలని, వ్యవసాయ సీజన్ లో రెండు నెలల పాటు ఉపాధి పనులు చెప్పకూడదని రూల్స్ ప్రేమ్ చేసి పేదల నోట్లో మట్టి కొట్టే విధంగా ఈ పథకాన్ని తయారు చేశారన్నారు. దీనిని బిజెపి పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వ్యతిరేకించినా మన రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం మాట్లాడకపోవడం చాలా విద్దూరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గోడి భాస్కర రావు, పితాని కనకదుర్గ , నామాడి మాణిక్యాలమ్మ, చింతపల్లి సుభద్ర ,పితాని మంగాదేవి, రాయుడు దుర్గ, గణికమ్మ, కాద ధర్మారావు, వెంకయ్యమ్మ, అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బహిరంగ సభకు పటిష్ట బందోబస్త్.... జిల్లా ఏ స్పీ ఎల్ సుబ్బరాయుడు.

రైల్వే కోడూరు(ప్రజా సీమ):

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హాజరు కాబోయే జి-రామ్ కార్యక్రమానికి సంబంధించి వెయ్యి మంది పోలీసు అధికారుల సిబ్బందితో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశామని -- జిల్లా ఏస్పీ ఎల్ సుబ్బరాయుడు తెలియజేశారు ఈ సందర్భంగా ఎస్పీ సుబ్బారాయుడు మాట్లాడుతు..... రైల్వే కోడూరు నియోజకవర్గం, ఓబులవారిపల్లి మండలం, ముక్కావారిపల్లి సమీపంలో నిర్వహించనున్న (జీ-రామ్) కార్యక్ర మానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మరియు కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు హాజరు కానున్న నేపథ్యంలో సభా ప్రాంగణాన్ని భద్రతా ఏర్పాట్లను, క్షుణ్ణంగా పరిశీలిం చమన్నారు.అనంతరం బందోబస్తు విధులకు వచ్చిన పోలీసు అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వ హించి,జాతీయ స్థాయిలో ప్రాధాన్యత కలిగిన ఈ కార్యక్రమంలో ప్రతి అధికారి అత్యంత అప్రమత్తంగా విధులు నిర్వహిం చాలని ఆదేశించారు. వీఐపీల రాక నుంచి కార్యక్రమం ముగిసే వరకు భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని, ఎయిర్పోర్టు నుంచి సభా ప్రాంగణం వరకు రూట్ బందోబస్తు, ఎస్కార్ట్, ట్రాఫిక్ నియంత్రణలో ఎటువంటి లోపాలు లేకుండా చర్యలు చేపట్టుతునమన్నారు. హెలిప్యాడ్, వీఐపీ ప్రవేశ మార్గాలు, గ్రీన్రూమ్లు, ప్రధాన వేదిక, ఫోటో ఎగ్జిబిషన్ ప్రాంతం, సభా ప్రాంగణం, పార్కింగ్ ప్రాంతాలు తదితర కీలక ప్రాంతాల్లో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. వీఐపీల ప్రవేశ, నిష్క్రమణ మార్గాల్లో యాక్సెస్ కంట్రోల్ను కట్టుదిట్టంగా అమలు చేయాలని, సభా ప్రాంగణంలోని ప్రతి సెక్టార్కు బాధ్యత గల అధికారులను నియమించి సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నమన్నారు.మఫ్టీలో పోలీసు సిబ్బందిని మోహరించి అనుమానాస్పద వ్యక్తులు, అవాంఛనీయ సంఘటనలపై నిరంతర నిఘా ఉంచాలని, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్తో నిరంతర సమన్వయం కొనసాగిస్తూ సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా సభా ప్రాంగణం మరియు పరిసర ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.విధుల్లో ఉన్న ప్రతి అధికారి తనకు కేటాయించిన ప్రాంతంలో తప్పనిసరిగా హాజరై సిబ్బంది అందరూ రిపోర్ట్ చేసినట్లు కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్కు తెలియజేయాలని, క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలనలు నిర్వహించి ఎటువంటి లోపాలు లేకుండా చూడాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ప్రసంగం ప్రారంభానికి ముందే అన్ని బందోబస్తు పాయింట్లలో అధికారులు, సిబ్బంది పూర్తి స్థాయిలో విధుల్లో ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ట్రాఫిక్ నిర్వహణలో భాగంగా చిట్వేలు, రైల్వే కోడూరు వైపు నుంచి వచ్చే భారీ వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్లిస్తామని, సాధారణ వాహనాల రాకపోకలకు ఎటువంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక ట్రాఫిక్ ప్రణాళిక అమలు చేస్తున్నట్లు తెలిపారు. సభకు వచ్చే ప్రజల వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసి తాగునీరు, మార్గదర్శక సూచికలు తదితర సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమానికి హాజరయ్యే వీఐపీలు, ప్రజాప్రతినిధులు, వేలాదిగా వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర భద్రతా ప్రణాళికను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సుమారు వెయ్యి మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు వెల్లడిస్తూ, సభకు హాజరయ్యే ప్రజలందరూ పోలీసు సిబ్బంది సూచనలను పాటించి భద్రతా నిబంధనలకు సహకరించాలన్నారు.ఈ సమీక్ష సమావేశం మరియు పరిశీలన కార్యక్రమంలో రెడ్ శాండర్స్ యాంటీ స్మగ్లింగ్ టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్, ఐపీఎస్., అదనపు ఎస్పీలు శ్రీనివాసులు (పరిపాలన), కులశేఖర్ (రెడ్ శాండర్స్ యాంటీ స్మగ్లింగ్ టాస్క్ ఫోర్స్), ఎస్బీ డీఎస్పీ గీతా కుమారి, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ప్రజాసీమ

ప్రపంచ వైద్యుల దినోత్సవం ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ల ఘన సన్మానం

రామచంద్రపురం, జూలై 1

(ప్రజా సీమ విలేకరి)

మానవ సేవే పరమావధిగా అహర్నిశలు శ్రమిస్తూ, ప్రజల ప్రాణాలు కాపాడుతున్న వైద్యుల సేవలు వెలకట్టలేనివని రామచంద్రపురం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ కోటా శ్రీనివాసరావు కొనియాడారు. ప్రపంచ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన అధ్యక్షతన, స్థానిక రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో (ప్రభుత్వ ఆసుపత్రి) వైద్యులందరికీ వారు అందిస్తున్న సేవలకు గానూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి, వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షులు కొత్తూరు శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గ కోఆర్డినేటర్ కోటా శ్రీనివాసరావు మాట్లాడుతూ, సమాజంలో దేవుడి తర్వాత ప్రాణాలు నిలిపే ఉదాత్తమైన వృత్తి వైద్య వృత్తి అని, నిరంతరం ఒత్తిడితో కూడిన విధులను నిర్వహిస్తూ ప్రజారోగ్య రక్షణలో డాక్టర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. కరోనా వంటి విపత్కర కాలంలో తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి వేలాది మందిని కాపాడిన వైద్యుల త్యాగాలు మరువలేనివన్నారు. రామచంద్రపురం నియోజకవర్గ పరిధిలోని పేద, మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్యం అందాలన్నదే కాంగ్రెస్ పార్టీ ఆశయమని, అందుకోసం ఈ ఏరియా ఆసుపత్రిని అన్ని రకాలుగా మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆసుపత్రిలో మౌలిక వసతుల కల్పనతో పాటు, డాక్టర్లపై జరుగుతున్న దాడులను అరికట్టి వారికి పూర్తి రక్షణ కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని శ్రీనివాసరావు స్పష్టం చేశారు.కాంగ్రెస్ నేతలకు కృతజ్ఞతలు తెలిపిన ఏరియా ఆసుపత్రి వైద్యులు అనంతరం డిసిసి అధ్యక్షులు కొత్తూరు శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరి జీవితంలో వైద్యుల పాత్ర ఎంతో కీలకమని, వారి సేవలను

గుర్తించి గౌరవించడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంపై రామచంద్రపురం ఏరియా ఆసుపత్రి వైద్యులు ఎంతో సంతోషాన్ని, హర్షాన్ని వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో నిరంతరం బిజీగా ఉండే తమ వద్దకు వచ్చి, తమ సేవలను గుర్తించి అభినందించడం ఎంతో ప్రోత్సాహాన్ని, మానసిక ఉత్సాహాన్ని ఇస్తుందని వైద్యులు పేర్కొన్నారు. తమను గౌరవించినందుకు కోటా శ్రీనివాసరావు, కొత్తూరు శ్రీనివాస్ మరియు కాంగ్రెస్ నాయకులకు వైద్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీసీసీ మెంబర్ శ్రీమన్నా రాయణ, ఆర్డీ ఖాన్, మెహతాబ్ ఖురేషి, జుట్టుక కమల్ కుమార్, కొప్పిశెట్టి రామకృష్ణ, దంగేటి నాగేశ్వరరావు, దొంగ ఉదయ్ కుమార్, శృంగవరపు స్వామి, ఆలీ మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

పేదల సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం-ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

--కృష్ణవరంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే స్వయంగా పెన్షన్లు అందజేత.

కిర్లంపూడి,జూలై1(ప్రజా సీమ విలేఖరి)

పేదల సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని,పేదల బతుకుల్లో వెలుగులు నింపేందుకే ఎన్టీఆర్ సామాజిక పెన్షన్.ఆధారం లేని వృద్ధులు,వితంతువులు,దివ్యాంగులకు నెలనెలా ఒకటో తేదీనే ఇంటికే పెన్షన్ అందించడం కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు.బుధవారం కిర్లంపూడి మండలం కృష్ణవరం గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ బొదిరెడ్ల సుబ్బారావు ఆధ్వర్యంలో జరిగిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే నెహ్రూ నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందజేశారు.కొత్తగా మంజూరైన మూరా దుర్గబాబు,కామన కరుణావతి తదితరులను కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ఎన్టీఆర్ హయాంలో 30 రూపాయలతో మొదలైన పెన్షన్ పథకం నేడు చంద్రబాబు నాయకత్వంలో వృద్ధులు, వితంతువులకు రూ.4000, దివ్యాంగులకు రూ.6000, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ.10000 నుంచి రూ.15000 వరకు అందుతోందన్నారు.ఇది కేవలం ఆర్థిక సాయం కాదు.అభాగ్యులకు జీవితాలకు భరోసా అన్నారు.మందులకు, నిత్యావసరాలకు ఈ సొమ్మే ఆధారం అవుతోందని లబ్ధిదారులు స్వయంగా చెబుతున్నారన్నారు.పెన్షన్ పంపిణీని అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు.పెన్షన్ పంపిణీ అనంతరం 30 ఏళ్ల నాటి శిథిలావస్థలో ఉన్న కృష్ణవరం, గెద్దనాపల్లి గ్రోయిన్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు.సాగునీరు అందక రైతులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి,తక్షణమే పోలవరం ఈఈ జగ్గంపేట దేవర శ్రీనివాసులుతో సమీక్షించారు.నూతన గ్రోయిన్ నిర్మాణానికి సుమారు రూ.70 లక్షలు అవసరమని అధికారులు నివేదించారు.ప్రతిపాదనలు వెంటనే ప్రభుత్వానికి పంపి,నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎం పి డి ఓ, బాయిశెట్టి హరికృష్ణ,బొదిరెడ్ల సుబ్బారావు, సూర్య కన్స్ట్రక్షన్స్ ప్రాజెక్ట్ మేనేజర్ వంశీ, నాయకులు భూపాలపట్నం ప్రసాద్,తూము కుమార్,చదరం చంటిబాబు,పాఠంశెట్టి మురళీకృష్ణ,కుర్ల చిన్నబాబు,యడాలి రాంబాబు,జంపన రవి,బొడ్డేటి సుమన్, పలవరం ఈఈ దేవర శ్రీనివాసులు,డి ఈ రాంప్రసాద్,తహసీల్దార్, సాయికిరణ్,ఇరిగేషన్ జేఈలు ఉమాదేవి, సంతోష్,గంగాధర్,ఇరిగేషన్‌కిర్లంపూడి మండలంలోని పలువురు అధికారులు పాల్గొన్నారు.

ద్రాక్షారామంలో జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ విస్తృత పర్యటన

సంఘం కాలనీలో 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ

ఇటీవల అగ్నిప్రమాదానికి గురైన 4డి8 దుకాణాల పరిశీలన

రైతులు సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంచుకోవాలి: కలెక్టర్

11 సంక్షేమ హాస్టళ్లలో 'నెట్ జీరో' బ్లాక్ ప్లాంటేషన్ పూర్తి చేయాలి

ద్రాక్షారామం,జూలై 1(ప్రజా సీమ విలేకరి)

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ బుధ వారం రామచంద్రపురం మండలం ద్రాక్షారామం పరిధిలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా ద్రాక్షారామం సంఘం కాలనీ నందు ఆయన పర్యటించి, లబ్ధిదారులకు 'ఎన్టీఆర్ భరోసా' సామాజిక భద్రతా పింఛన్లను స్వయంగా పంపిణీ చేశారు. అనంతరం స్థానిక మార్కెట్ యార్డ్ వద్ద ఇటీవల సంభవించిన అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోయిన 48 దుకాణా లను జిల్లా కలెక్టర్ నిశితం గా పరిశీలించి, బాధితుల వివరాలను అడిగి తెలుసు కున్నారు. అలాగే స్థానిక స్పోర్ట్స్ ఇండోర్ స్టేడియం భవన స్థితిగతులను, సదుపాయాలను ఆయన తనిఖీ చేశారు.ఎరువుల పంపిణీలో పారదర్శకత ఉండాలన్నారు. కలెక్టర్ ద్రాక్షారామంలోని పీఎం కిసాన్ సమృద్ధి కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, అక్కడ ఏపీ ఎయిమ్స్ యాప్ ద్వారా రైతులకు డీలర్లు ఎరువులను సరఫరా చేస్తున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. రికార్డులను, భౌతిక స్టాకును నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో కలెక్టర్ ముచ్చటిస్తూ, రైతాంగ అవసరాలకు తగ్గట్టుగా ప్రభుత్వం యూరియా సహా అన్ని ఎరువులను నిరంతరం సరఫరా చేస్తుందని హామీ ఇచ్చారు. అయితే, భూసా రాన్ని కాపాడుకునే దిశగా రైతులంతా సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంచుకోవాలని సూచిం చారు. డీలర్లకు, రైతులకు మధ్య ఎటువంటి అపోహలు తలెత్తకుండా ఎరువుల పంపిణీ సాగాలని, ఇందుకు సచివాలయ వ్యవసాయ సహాయకులు (VAAs) బాధ్యతా యుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. హాస్టళ్లలో 'నెట్ జీరో'

మొక్కల పెంపకం అనంతరం కలెక్టరేట్ వేదికగా నెట్ జీరో ఎనర్జీ, పర్యావరణ సమతు ల్యతపై 'హార్ట్ ఫుల్‌నెస్' ప్రతినిధులు, డ్వామా పీడీ వి. రాంగోపాల్‌లతో కలెక్టర్ సమీక్ష స్థానిక కలెక్టరేట్ నందు నిర్వహించారు. జిల్లాలోని 11 సంక్షేమ వసతిగృహాలలో ఖాళీగా ఉన్న విస్తీర్ణంలో సంస్థాప రమైన బ్లాక్ ప్లాంటేషన్ మొక్కల పెంపకం ప్రక్రియను రాబోయే జూలై మాసంలోగా పూర్తి చేయాలని ఆదేశిం చారు. నాటబోయే మొక్కల రకాల గురించి ఆరా తీశారు. 'నెట్ జీరో హెల్దీ క్యాంప్' ద్వారా నిర్దేశించిన 4 ప్రాధాన్యత అంశాలలో సత్ఫలితాలు సాధించాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు.ఈ పర్యటన, సమీక్షా కార్యక్రమాలలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ సాధికారత అధికా రిణి పి. జ్యోతిలక్ష్మీదేవి, హార్ట్ ఫుల్‌నెస్ సంస్థ ప్రతినిధి ప్రత్యూష, స్థానిక రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాణాలను కాపాడే వైద్యులు సమాజానికి నిజమైన సేవకులు

డాక్టర్లను సత్కరించడం సమాజం బాధ్యత

కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం

రామచంద్రపురం, జూలై 1(ప్రజా సీమ విలేకరి)

జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో సేవలందిస్తున్న వైద్యులను కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం ఘనంగా సత్కరించారు. కేకు కోసి, శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి వారి సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించి, ప్రాణాలను కాపాడే వైద్యులు సమాజానికి నిజమైన సేవకులని అన్నారు. దేవుని తర్వాత అంతటి గౌరవ స్థానం వైద్యులకే దక్కిందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు రాత్రింబవళ్లు అలుపెరగకుండా సేవలందిస్తున్న ప్రతి వైద్యుడి సేవలు అమూల్యమైనవని కొనియాడారు.డాక్టర్లను గౌరవించడం, వారి సేవలను గుర్తించి సత్కరించుకోవడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని అన్నారు. వైద్య వృత్తి కేవలం ఉద్యోగం కాదని, అది మానవత్వానికి ప్రతిరూపమైన మహోన్నత సేవ అని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం నిరంతరం శ్రమిస్తున్న వైద్యులు మరింత ఉత్సాహంతో సేవలు కొనసాగించాలని ఆకాంక్షించారు. డాక్టర్స్ డే సందర్భంగా ఏరియా ఆసుపత్రిలోని వైద్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, పట్టణ జనసేన అధ్యక్షులు గొల్లపల్లి కృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవల్లి శివ, కంచుమర్తి బాబురావు, గడి గోవిందు, డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ లక్ష్మి, డాక్టర్ లోకనాథ్, పలువురు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆక్వా రైతు సంఘం కార్యదర్శి నాగభూషణం కుటుంబానికి ప్రముఖుల పరామర్శ

కాట్రేనికోన, జూలై 01 (ప్రజా సీమ విలేకరి):

కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామానికి చెందిన ఏపీ ఆక్వా రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి త్సవటపల్లి నాగభూషణం పితృవియోగం చెందడంతో బుధవారం వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు వారి నివాసానికి చేరుకుని పరామర్శించారు. ఇటీవల నాగభూషణం తండ్రి వెంకటేశ్వర రావు వయస్సు మరియు అనారోగ్య కారణాల వల్ల మృతి చెందడంతో, తీవ్ర శోకసముద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు, ఏపీ సడా డైరెక్టర్ దేశంశెట్టి లక్ష్మి నారాయణ కలిసి ఓదార్చారు. వెంకటేశ్వర రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన నాయకులు, ఆక్వా రంగ అభివృద్ధికి నాగభూషణం చేస్తున్న సేవలను గుర్తుచేస్తూ, వారి కుటుంబానికి ఆ భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ పరామర్శించిన వారిలో ప్రముఖ నాయకులు గోకరకొండ సూరిబాబు, ఏడిద చక్రపాణి రావు, బండారు రాజా, దాట్ల పవన్, చెల్లి సురేష్, గోదాసి పుండరిష్, వంగా సీతారాం, నంద్యాల చంటి తదితరులు పాల్గొని తమ గాఢ సానుభూతిని తెలియజేశారు.

జీఎస్‌టీ అమలు వార్షికోత్సవ వేడుకలు

విశాఖ సిటీ/మధురవాడ(ప్రజా సీమ జులై 1:

నగరంలోని జీఎస్‌టీ భవన్‌లో విశాఖపట్నం జోన్ సీజీఎస్టీ ఆధ్వర్యంలో జీఎస్‌టీ అమలు వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. తిరుపతి సీజీఎస్టీ కమిషనర్ సతీష్ ధవలే (ఐఆర్ఎస్) ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి ముఖ్య ప్రసంగం చేశారు. 2017లో జీఎస్‌టీ ప్రారంభమైనప్పటి నుంచి పన్ను చెల్లింపుదారుల సంఖ్య 1.5 కోట్లకు పెరిగిందని, నెలవారీ ఆదాయ సేకరణ దాదాపు రూ.2 లక్షల కోట్లకు చేరిందని తెలిపారు. 'జీఎస్‌టీ 2.0' అమలులో భాగంగా పన్ను రేట్లను హేతుబద్ధీకరించి తగ్గించినప్పటికీ, వినియోగం పెరగడం వల్ల ఆదాయం సానుకూల వృద్ధిని నమోదు చేస్తోందని వివరించారు. 'సుగమ్ కర్ - సశక్త్ భారత్' (సులభతర పన్ను విధానం - శక్తివంతమైన భారతం) నినాదం ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. విఎస్ఈజెడ్ డెవలప్‌మెంట్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ (ఐఆర్ఎస్ఎంఈ) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎస్ఈజెడ్,జిఎస్టీ , కస్టమ్స్ విభాగాల మధ్య సమన్వయం వల్ల వ్యాపార అనుకూల వ్యవస్థ ఏర్పడిందని, ఎగుమతిదారులకు సాధికారత లభించడంతో పాటు వాణిజ్యం సులభతరం అయ్యిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జీఎస్‌టీ ఆదాయానికి సహకరించిన పన్ను చెల్లింపుదారులను సత్కరించారు. విశిష్ట సేవలు అందించిన శాఖాధికారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.

భీమ్‌గల్ విద్యుత్ శాఖ ఎడిగా రాజేందర్ రెడ్డి

నిజామాబాద్,జూలై1(ప్రజా సీమ):

నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ మండల విద్యుత్ శాఖ నూతన అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ (ఏడీ)గా రాజేందర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇన్‌చార్జి ఏడీ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ పరిపాలన కొనసాగుతుండగా, ప్రభుత్వం ఇటీవల రాజేందర్ రెడ్డిని శాశ్వత ఏడీగా నియమించింది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం విద్యుత్ శాఖ టౌన్ ఏఈ సత్యప్రసాద్, శాఖ అధికారులు, సిబ్బంది, లైన్‌మెన్లు రాజేందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఏడీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ టౌన్ ఏఈ సత్యప్రసాద్, శాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది, మండలంలోని వివిధ గ్రామాల లైన్‌మెన్లు తదితరులు పాల్గొన్నారు.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma